VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
AAERI
QEAC No. E334
9 : 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
☎ : (91-40) 27626184, 27674037
✉ : victoria.ashoknagar@gmail.com
🌐 : //www.victoriaoverseas.com

PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

సంపుటి: 5 సంచిక: 321, పేజీలు - 08
సోమవారం, మే 11, 2026 వెల: 5 రూ/.



# మాతో కలవండి, కలిసి పనిచేద్దాం

## - సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ ఓపెన్ ఆఫర్



- ప్రధాని మోదీ చేతుల మీదుగా తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం
- జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన
- భారత్ 'రిఫార్మ్స్ ఎక్స్‌ప్రెస్' వేగంతో దూసుకెళ్తోందన్న ప్రధాని మోదీ
- ప్రధాని మోదీ, సీఎం రేవంత్ మధ్య ఆసక్తికర వ్యాఖ్యలు
- తెలంగాణపై పెద్దమనసు చూపాలని రేవంత్ విజ్ఞప్తి
- తమతో కలవండి, కలిసి పనిచేద్దామని మోదీ వ్యాఖ్యలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరిగిన కార్యక్రమంలో వర్చువల్‌గా రాష్ట్రవ్యాప్తంగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి నిర్వహించిన సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. జహీరాబాద్ పారిశ్రామిక కారిడార్‌ను గ్లోబల్ హబ్‌గా వరంగల్ మిత్ర పార్కును వస్త్ర విప్లవానికి కేంద్రంగా నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ క్రమంలోనే అంతకుముందు ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి గుజరాత్ రాష్ట్రానికి ఏమేం నిధులు, ప్రాజెక్టులు కేటాయించారో అదే విధంగా తెలంగాణకు కూడా ఇవ్వాలని చేసిన విజ్ఞప్తిపై స్పందించిన ప్రధాని మోదీ అలా చేస్తే ఇప్పుడు తెలంగాణకు వచ్చే వాటిలో

2లో..




# జోసెఫ్ విజయ్ అనే నేను

## - తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణం




చెన్నై (ప్రశ్న న్యూస్) తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం చేసారు. చెన్నై లోని నెహ్రూ స్టేడియంలో సరిగ్గా 10.17 గంటలకు విజయ్ సీఎంగా ప్రమాణం చేసారు. విజయ్ తో పాటుగా తొమ్మిది మంత్రులు ప్రమాణ స్వీకారం చేసారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేదిక మీద విజయ్ పక్కనే ఆశీనులయ్యారు. విజయ్ కు అభినందనలు తెలిపారు. విజయ్ కుటుంబ సభ్యులు.. త్రిష ఈ వేడులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాష్ట్ర వ్యాప్తంగా విజయ్ అభిమానులు భారీగా తరలి వచ్చారు. చెన్నై మొత్తం విజయ్ పేరుతో మార్మోగింది. గవర్నర్ ఆర్లేకర్ విజయ్ తో సీఎంగా ప్రమాణ స్వీకారం చేయించారు. విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తొలి సంతకం గా మహిళలకు హామీ ఇచ్చిన ఉచిత బస్సు పథకం పైన సంతకం చేసారు. ఇప్పటి వరకు చెన్నై నగరానికే పరిమితం అయిన ఉచిత బస్సు ఈ పథకం ద్వారా తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా అమలు కానుంది. మాజీ ముఖ్యమంత్రులకు ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించినట్లు టవీకే నేతలు వెల్లడించారు. పలువురు సినీ, వ్యాపార, రాజకీయ ప్రముఖులు ఈ ప్రమాణ స్వీకార వేడుకకు

2లో..

# మీకున్న పెద్దమనసుతో తెలంగాణ రైజింగ్‌కు సహకరించండి

## - పీఎం మోడీతో సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి వినతి
- గుజరాత్ మోడల్ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ సహకరించినట్టే తనకు మద్దతివ్వాలని విజ్ఞప్తి
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని హామీ
- రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా సమీక్షించాలని మనవి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టుల ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. వికసిత్ భారత్ లక్ష్యాలను వేగంగా సాధించేందుకు, జాతీయ ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులకు కేంద్రం నుంచి సత్వర అనుమతులు లభించేలా ప్రధానమంత్రి కార్యాలయంలో ప్రత్యేక 'సింగిల్ విండో టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణలో పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సందర్భంగా హైదరాబాద్ హెచ్ఐసీసీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. '2047 వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో తెలంగాణ తనవంతు భాగస్వామ్యం అందిస్తుంది. అందుకు అనుగుణంగా రాష్ట్రంలో కూడా తెలంగాణ రైజింగ్ - 2047 లక్ష్యాలతో

2లో..

# పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇళ్లకు ప్రధాని మోదీ

- పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై ఆరా తీసిన మోదీ
- జూబ్లీహిల్స్ లో చంద్రబాబు నివాసానికి వెళ్లిన మోదీ





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. హైదరాబాద్ పర్యటనలో ఉన్న ప్రధాని, ఆదివారం జూబ్లీహిల్స్‌లోని పవన్ కల్యాణ్ నివాసానికి ప్రత్యేకంగా వెళ్లారు. ఇటీవల సైనస్ సమస్య కారణంగా పవన్ శస్త్రచికిత్స చేయించుకుని, ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి

2లో..

# నిరుపేదల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా సంజీవని!

## - ఏపీలో వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట వేస్తోంది. పేదలు మరియు సామాన్య ప్రజల ఆరోగ్య సేవలను మెరుగుపరచడం కోసం ఏఐ ఆధారిత డిజిటల్ ఆరోగ్య వ్యవస్థ 'సంజీవని'ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని 5.20 కోట్ల మంది జనాభాకు ఆధునిక వైద్య సేవలు సులభంగా అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో దీనిని ప్రారంభిస్తోంది.

### - సంజీవని ప్రాజెక్ట్ ఇందుకే.. పైలెట్ ప్రాజెక్ట్ సక్సెస్

సంజీవని ప్రాజెక్టు రోగనిర్ధారణ నుంచి చికిత్స, నిరంతర పర్యవేక్షణ వరకు ఒక్క చోట నుంచి అన్ని సేవలు అందించే ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫామ్ గా పని చేయనుంది. దీని ద్వారా ముందస్తు ఆరోగ్య పరీక్షలు, వ్యాధుల నివారణ, సకాలంలో చికిత్స అందించడం



సాధ్యమవుతుంది. ప్రస్తుతం చిత్తూరు జిల్లా కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా విజయవంతంగా అమలవుతోంది.

### - కుప్పంలో సంజీవని.. ఆ జిల్లాలకు విస్తరణ

2లో..

# మోదీ పర్యటన వేళ బీజేపీకి బీఆర్ఎస్ షాక్!

## - బండి కుమారుడ్ని అరెస్ట్ చేయకపోవడంపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ వ్యవహారంపై కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడాన్ని మహిళా నేతలు సమర్థిస్తూ, దీనిపై హర్షం వ్యక్తం చేశారు. మైనర్ బాలికను లొంగదీసుకుని, బలవంతంగా మద్యం తాగించి అత్యాచారం చేసిన నిందితుడ్ని అరెస్ట్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుని మైనర్ బాలికకు, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన రోజే రాష్ట్ర వ్యాప్తంగా

2లో..

# ఏడాది పాటు ప్రజలు బంగారం కొనొద్దు

## - సికింద్రాబాద్ సభలో ప్రధాని మోదీ ప్రసంగం

- ప్రపంచ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రజలు సహకరించాలన్న ప్రధాని
- ఇంధనాన్ని పొదుపు చేసి, ప్రజా రవాణాను ఎక్కువగా వినియోగించాలని సూచన
- వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని తిరిగి ప్రారంభించి, అనవసర ప్రయాణాలు తగ్గించాలని సలహా




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ పరిస్థితుల వల్ల ధరలు పెరుగుతున్నాయని, ఏడాది పాటు బంగారం కొనుగోళ్లు నిలిపివేద్దామని భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సూచించారు. యుద్ధాల వల్ల చమురు ధరలు అమాంతం పెరుగుతున్నాయని, చాలా జాగ్రత్తగా ఇంధన వనరులు వినియోగించాలని సూచించారు. ప్రతి నెల వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలి. దాంతో మీరు దేశ సేవతో దేహ సేవ కూడా చేసినట్లే అవుతుంది. వర్క్ ఫ్రమ్ హోం లాంటివి పయోగించుకోవాలని, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా అందరికీ ప్రయోజనం

2లో..

# నేను తలవంచుకునే పనులు చేయలేదు

## - నన్ను ఎదుర్కోలేకే నాపై కుట్రలన్న బండి సంజయ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రధాని మోదీ సభలో భావోద్వేగంతో మాట్లాడిన కేంద్రమంత్రి బండి సంజయ్ కంటతడి పెట్టారు. తనను రాజకీయంగా ఎదుర్కొవడం చేతకాక తనపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తనను ఏదో చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్న బండి సంజయ్ వేదికపైనే కంటతడి పెట్టడం ఇప్పుడు తీవ్ర చర్చనీయంశంగా మారి...

2లో..

# కార్పొరేట్ స్థాయి విద్య.. పూర్తి ఉచితం

- నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఒకే చోట
- తెలంగాణలో 97 కొత్త పబ్లిక్ స్కూళ్లు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చడమే కాకుండా సామాన్య విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం ' తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ' అనే వినూత్న కాన్సెప్ట్‌ను తీసుకువచ్చింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలు, ప్రభుత్వ బడులను సమన్వయం చేస్తూ ఒకే ప్రాంగణంలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్

2లో..

# మాతో కలవండి, కలిసి పనిచేద్దాం

సగమే వస్తాయని పేర్కొన్నారు. ఒకవేళ అలాగే కావాలంటే తెలంగాణ అనుకున్న స్థాయికి అభివృద్ధి చెందలేదని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వంతో కలిసి నడిస్తేనే తెలంగాణ లక్ష్యాలు నెరవేరుతాయని పేర్కొన్న ప్రధాని మోదీ తమతో కలవాలని, కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. దీంతో ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి సహా కేంద్రమంత్రి బండి సంజయ్ నవ్వారు.

తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడమే మంచిదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ సూచించారు. గత 10 ఏళ్లలో గుజరాత్‌కు కేంద్ర ప్రభుత్వం ఏం ఇచ్చిందో అవన్నీ తెలంగాణకు ఇచ్చేందుకు తాను రెడీ అని ప్రకటించారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపిన రేవంత్ రెడ్డి అందుకోసం తెలంగాణ మోడల్‌ను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు నరేంద్ర మోదీ గుజరాత్ మోడల్‌ను ఎలా అభివృద్ధి చేశారో ఇప్పుడు తెలంగాణపై కూడా అవే అంచనాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి పేర్కొనడంతో దానికి సమాధానంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా వరంగల్‌లో ఏర్పాటు కానున్న పీఎం మిత్ర పార్క్ దేశంలో సరికొత్త వస్త్ర విప్లవాన్ని తీసుకువస్తుందని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత వస్త్ర పరిశ్రమ కీలక పాత్ర పోషించిందని తిరిగి ఆ వైభవాన్ని తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే బడ్జెట్ రూ. 1,000 కోట్ల లోపే ఉండేదని కానీ ఇప్పుడు ఒక్క తెలంగాణకే సుమారు రూ.5,500 కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో రూ. 50 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు జరుగుతున్నాయని వివరించారు. గత 11 ఏళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ రెట్టింపు అయినట్లు గుర్తు చేశారు. సోలార్ పవర్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్న ప్రధాని మోదీ ఇంధన భద్రత కోసం భారీగా పెట్టుబడులు పెడుతున్నామని తెలిపారు.

**- ప్రధాని ప్రారంభించిన, శంకుస్థాపన చేసిన కీలక ప్రాజెక్టుల వివరాలు**

- హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్: ఇందులో భాగంగా సూరారం నుంచి మహబూబ్‌నగర్ వరకు రూ. 3,180 కోట్లతో 84 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు.
- కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్: ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 1,200 కోట్లతో నిర్మించిన 118 కిలోమీటర్ల రైల్వే లైన్లను జాతికి అంకితం చేశారు.
- కాజీపేట రైల్ అండర్ బైపాస్: కాజీపేట జంక్షన్‌లో రైళ్ల రాకపోకలను సులభతరం చేసేందుకు రూ. 2,300 కోట్లతో నిర్మించిన 21 కిలోమీటర్ల బైపాస్‌ను ప్రారంభించారు.
- గ్రీన్‌ఫీల్డ్ పీఓఎల్ టెర్మినల్: మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ ఆధ్వర్యంలో నిర్మించిన గ్రీన్‌ఫీల్డ్ పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ (పీఓఎల్) టెర్మినల్‌ను ప్రారంభించారు.
- పీఎం మిత్ర పార్క్: వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో రూ. 1,700 కోట్లతో ఏర్పాటు చేయనున్న పీఎం మిత్ర పార్కుకు శంకుస్థాపన చేశారు.

# జోసెఫ్ విజయ్ అనే నేను

హాజరయ్యారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ, బరిలోకి దిగిన తొలిసారే 108 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వీసీకే, ఐయూఎంఎల్ వంటి మిత్రపక్షాల మద్దతుతో, 234 మంది సభ్యులున్న అసెంబ్లీలో 120 మంది ఎమ్మెల్యేల బలంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటు చేశారు.

# మీకున్న పెద్దమనసుతో తెలంగాణ రైజింగ్‌కు సహకరించండి

ముందుకు వెళ్తున్నాం'అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

**- కేంద్రంతో కలిసి పయనించేందుకు తెలంగాణ ఆకాంక్షిస్తోంది**

'మీ సంకల్ప సాధనలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి పయనించాలని తెలంగాణ ఆకాంక్షిస్తోంది. తెలంగాణకు సంబంధించిన రీజినల్ రింగ్ రోడ్, మెట్రో రైలు విస్తరణ, మూసీ నది పునరుజ్జీవం, రేడియల్ రోడ్లు, హైదరాబాద్ - మచిలీపట్నం 12 వరుసల రహదారి వంటి ప్రతిపాదనలు మీ ముందుంచాం'అని ప్రధానమంత్రి మోడీకి సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.'నా రాష్ట్రం, నా ప్రజల కోసం ప్రాజెక్టుల విషయంలో నేను మిమ్మల్ని, కేంద్ర మంత్రులను అనేకసార్లు కలిశాను. తెలంగాణకు సంబంధించిన కొన్ని ప్రాజెక్టులకు అత్యవసర అనుమతులు, ఆమోదాలు అవసరం. రెండు గంటల సమయం కేటాయించి ఈ ప్రతిపాదనలన్నింటినీ సానుకూలంగా పరిశీలించాలి'అని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

**- తెలంగాణ రైజింగ్‌కు సహకరించండి**

'దేశ ఆర్థిక వృద్ధి మహానగరాల్లో వేగంగా జరుగుతోంది. ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్ వంటి మహానగరాలను అభివృద్ధి చేస్తేనే దేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తుంది. యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయి'అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.'దేశ అభివృద్ధి విషయంలో మేం మీతో కలిసి ఉన్నాం. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడపాలని 4 కోట్ల తెలంగాణ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. వికసిత్ భారత్ 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని మీరు నిర్దేశించారు. ఆ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ నుంచి దేశ జీడీపీకి 10 శాతం వాటా అందించాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. తెలంగాణ రైజింగ్‌కు మీరు పూర్తి సహకారం అందిస్తారనే విశ్వాసం మాకుంది'అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**- మీ పెద్దమనసుతో సహకరించండి**

'కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ మీకు పెద్ద మనస్సు ఉందని చెబుతున్నారు. తెలంగాణ ప్రజలకు కూడా మీపై అదే నమ్మకం ఉంది. తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ ప్రతిపాదనలు, ప్రాజెక్టులన్నింటినీ ఆమోదిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు'అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్‌లో నెలకొల్పిన పీఎం మిత్రా పార్క్ (కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్) ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్‌తో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించారు. అలాగే సంగారెడ్డి - జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్, మహబూబ్‌నగర్ - గూడబెల్లూరు జాతీయ రహదారి (ఎన్‌హెచ్ - 167), కాజిపేట - విజయవాడ మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ గ్రీన్‌ఫీల్డ్ టెర్మినల్‌ను జాతికి అంకితమిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, లోక్‌సభ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇళ్లకు ప్రధాని మోదీ



తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్‌ను కలుసుకున్న ప్రధాని మోదీ, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకుని, తిరిగి ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టాలని ఆకాంక్షించారు. తన కోసం స్వయంగా ఇంటికి వచ్చి పరామర్శించడం పట్ల పవన్ కళ్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పవన్‌ను పరామర్శించిన అనంతరం, ప్రధాని మోదీ జూబ్లీహిల్స్ లోనే ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి వెళ్లారు. తమ ఇంటికి వచ్చిన ప్రధానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు, ఏపీ మంత్రి నారా లోకేష్ సాదర స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబుతో మోదీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. దాదాపు గంట పాటు జరిగిన సమావేశంలో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించుకున్నారు.

ఈ భేటీలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ పాలన, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. అదే సమయంలో, తెలంగాణలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలపై మాట్లాడుకున్నట్టు తెలుస్తోంది. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో, తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన కీలక అంశాల నేపథ్యంలో ఈ భేటీ జరగడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది

# నిరుపేదల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా సంజీవని!

గత ఏడాది జులైలో టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పంలో సీఎం చంద్రబాబు నాయుడు సంజీవని ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఇక్కడ 3 లక్షల మందిని డిజిటల్‌గా అనుసంధానం చేశారు. ఫలితాలు ఆశాజనకంగా ఉండటంతో చిత్తూరు జిల్లా మొత్తం 18 లక్షల మందికి విస్తరించారు. ప్రస్తుతం తిరుపతి, అన్నమయ్య జిల్లాలలోని కొన్ని మండలాల్లో కూడా సేవలు అందుతున్నాయి.

**- అన్ని చోట్ల సంజీవని సేవలు**

33 మండలాల్లోని ఒక ప్రాంతీయ ఆసుపత్రి, సమాఖ్య ఆసుపత్రులు, 66 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 484 విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో సంజీవని సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటి వరకు ఇంటిగ్రేటెడ్ హెల్త్‌కేర్ డెలివరీ ప్లాట్‌ఫామ్ ద్వారా 1.75 లక్షల ఔట్ పేషెంట్ నమోదు కాగా, 3.69 లక్షల మందికి మందులు, 21,441 ల్యాబ్ పరీక్షలు జరిగాయి. టెలి-కన్సల్టేషన్ ద్వారా 1.20 లక్షల మంది, స్పెషలిస్ట్ కన్సల్టేషన్ ద్వారా 5,275 మంది ప్రయోజనం పొందారు.

**- సంజీవనితో అందరికీ ఆరోగ్య పరీక్షలు**

సంజీవని సిటిజన్ వెల్‌నెస్ యాప్‌ను 4,691 మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. ప్రభుత్వం మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులున్న 71 లక్షల మంది మరియు వసతి గృహాల్లో ఉండే విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని యోచిస్తోంది. 108, 104 అత్యవసర సేవలు, ఆయుష్ వైద్య వ్యవస్థలను కూడా ఈ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానం చేయనున్నారు.అయితే సాంకేతిక, ఆర్థిక, మానవ వనరుల సమస్యల వల్ల రాష్ట్రవ్యాప్త అమలు కొంత ఆలస్యం అవుతోంది.

**- ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగంలో డిజిటల్ విప్లవం**

జులై నుంచి అమలు చేయాలని లక్ష్యం అయినా మరో నాలుగు-ఐదు నెలలు పట్టవచ్చని అంచనా. ప్రతి జిల్లాకు సమన్వయ అధికారి, ఇంప్లిమెంటేషన్ స్పెషలిస్టులు, పేషెంట్ కేర్ మేనేజర్లను నియమించాలని ప్రణాళిక. ప్రతి పీహెచ్‌సీకి రూ.4 లక్షలు ఖర్చు చేసి ఐటీ మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. సంజీవని ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలైతే ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగంలో డిజిటల్ విప్లవం సాధించి, పేదలు మంచి వైద్య సేవలు పొందేలా చేస్తుంది.

# నేను తలవంచుకునే పనులు చేయలేదు

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేసిన బండి సంజయ్ అదే నినాదంతో తెలంగాణలోనూ కాషాయ జెండాను ఎగురవేస్తామని స్పష్టం చేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన బండి సంజయ్ తనపై వస్తున్న విమర్శలు, ఆరోపణలపై క్లారిటీ ఇచ్చారు. తనపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని కంటతడి పెట్టుకున్నారు. సనాతన ధర్మం కోసం తాము పనిచేస్తున్నామని చెప్పిన బండి సంజయ్ ధర్మాన్ని కించపరిస్తే ఊరుకునేదిలేదని తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇక జై శ్రీరామ్ అంటే కడుపు నిండుతుందా అని కొందరు హేళన చేసేలా వ్యాఖ్యలు చేస్తున్నారని పరోక్షంగా ఇటీవల మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసిన బండి సంజయ్ జై శ్రీరాం నినాదమే తమలో పోరాటపటిమను నింపిందని స్పష్టం చేశారు. జై శ్రీరామ్ అంటేనే కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారన్న బండి సంజయ్ బీజేపీకి తలవంపులు తీసుకువచ్చే పనులు తాను చేయనని తేల్చి చెప్పారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేక తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భయపడడానికి తాను ఫామ్‌హౌస్‌లోని ఎలుకను కాదని కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా సొంత పార్టీ నేతలకు కూడా బండి సంజయ్ చురకలు అంటించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవట్లేదని ఈ క్రమంలోనే బీజేపీ నేతలు భేదాభిప్రాయాలు వీడాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీకి అధికారమే లక్ష్యంగా పోరాడాలని ప్రధాని మోదీ లేనిదే రాష్ట్రంలో ప్రభుత్వం నడవదని తేల్చి చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి గెలుపు అంత సులభంగా రాలేదని తెలిపిన బండి సంజయ్ 300 మంది బీజేపీ కార్యకర్తలు బలిదానం చేశారని పేర్కొన్నారు. కేరళలోనూ బీజేపీ శ్రేణులపై దాడులు జరిగాయని నిధులు ఇచ్చేది, అభివృద్ధి చేసేదీ బీజేపీనేనని స్పష్టం చేశారు.

# కార్పొరేట్ స్థాయి విద్య.. పూర్తి ఉచితం

వరకు చదువుకునే వీలును ఈ పాఠశాలలు కల్పిస్తున్నాయి. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోకి రాని 99 అసెంబ్లీ నియోజకవర్గాలను లక్ష్యంగా చేసుకుని ఇప్పటికే 2 నియోజకవర్గాల్లో ప్రయోగాత్మక పనులు పూర్తి కాగా మిగిలిన 97 నియోజకవర్గాల్లో త్వరలోనే టీపీఎస్‌లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది.ఈ పాఠశాలల ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థులకు ఇంటి వాతావరణంలోనే కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించడం. సెమీ రెసిడెన్షియల్ విధానంలో భాగంగా విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం పోషక విలువలతో కూడిన భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ బస్సులను ఏర్పాటు చేయడం ద్వారా రవాణా ఇబ్బందులను తొలగిస్తారు. దీనివల్ల విద్యార్థులు రోజంతా పాఠశాల ప్రాంగణంలో ఉండి చదువుతో పాటు క్రీడలు, ఇతర నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం ఉంటుంది.ప్రతి మండలంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను టీపీఎస్‌లుగా మార్చాలనేది ప్రభుత్వ బృహత్ లక్ష్యం. ఒక్కో టీపీఎస్ నిర్మాణానికి, ఆధునీకరణకు సగటున రూ.10 కోట్ల బడ్జెట్ అవసరమని అధికారులు అంచనా వేశారు. ఈ పాఠశాలల నిర్వహణకు 4 నుంచి 6 ఎకరాల సువిశాల స్థలం కేటాయించి సుమారు 1500 మంది విద్యార్థులు ఒకేసారి అభ్యసించేలా డిజైన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న భవనాలను ఆధునీకరించడం లేదా కొత్తగా అనుబంధ భవనాలను నిర్మించడం ద్వారా ఈ మెగా క్యాంపస్‌లను రూపొందిస్తున్నారు. ప్రయోగాత్మకంగా రంగారెడ్డి జిల్లాలోని మంచాల, ఆరుట్ల, నాగర్‌కర్నూల్ జిల్లాలోని వంగూర్, పోల్కంపల్లి హైస్కూళ్లను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ నాలుగు పాఠశాలల కోసం రూ.56.69 కోట్లను ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది. ముఖ్యంగా ఆరుట్ల పాఠశాల పనులు పూర్తి కావడంతో.. జూన్ 13న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నూతన విద్యా విధానాన్ని అధికారికంగా ప్రారంభించే అవకాశం ఉంది. ఈ టీపీఎస్‌లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రైవేటు పాఠశాలలపై ఆధారపడే మధ్యతరగతి, పేద కుటుంబాలకు పెద్ద ఊరట లభించనుంది.

# మోదీ పర్యటన వేళ బీజేపీకి బీఆర్ఎస్ షాక్!

బీఆర్ఎస్ నేతలు, మహిళా సంఘాలు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని నిరసనకు దిగడం రాజకీయంగా కలకలం రేపుతోంది.

**- పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన**

బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితుడు బండి భగీరథ్‌పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ మహిళా నేతలు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ముట్టడించారు. స్టేషన్ వద్ద భారీ ఎత్తున ఆందోళన చేపట్టిన మహిళలు, ప్రధాని నరేంద్ర మోదీకి, రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తన కుమారుడు ఇటువంటి తీవ్రమైన కేసులో ఇరుక్కున్నందుకు నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ వెంటనే కేంద్ర సహాయ మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

**- బాధితురాలికి భరోసా కల్పించాలని విజ్ఞప్తి**

కుత్బుల్లాపూర్ నివాసి అయిన మైనర్ బాధితురాలికి రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు పూర్తి స్థాయిలో అండగా ఉండాలని మహిళా నేతలు కోరారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆపబోమని, నిందితుడికి చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఈ కేసులో చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంతో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని బిఆర్ఎస్ మహిళా నాయకులు స్పష్టం చేశారు.

**- తప్పు ఎవరిదంటూ కేటీఆర్ ధ్వజం**

"అసలు ఎవరు అత్యంత నీచంగా వ్యవహరిస్తున్నారు? తన పదవిని అడ్డుపెట్టుకుని, ఇటువంటి నేరానికి పాల్పడిన కుమారుడిని ఇంకా వెనకేసుకొస్తున్న కేంద్ర మంత్రా? లేక ఒక మైనర్ బాలిక తల్లిదండ్రులు స్వయంగా పోక్సో కేసు పెట్టినప్పటికీ, ఏమీ తెలియనట్లు మౌనంగా ఉంటూ, ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమా?" అని కేటీఆర్ నిలదీశారు.

**- మీడియా తీరుపై విమర్శలు**

ఇంతటి ఘోరమైన నేరం జరిగినప్పటికీ, దాని గురించి వార్తలు రాయడానికి లేదా రిపోర్ట్ చేయడానికి నిరాకరిస్తున్నారంటూ తెలుగు మీడియా తీరును కేటీఆర్ తప్పుబట్టారు. ఇంతటి దారుణమైన నేరం పట్ల మీడియా స్పందించకపోవడం దారుణమని, కొందరు మాత్రమే రిపోర్ట్ చేశారంటూ తన ట్వీట్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏడాది పాటు ప్రజలు బంగారం కొనొద్దు

ఉంటుందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు.

**- బంగారం కొనుగోళ్లపై దేశ ప్రజలకు మోదీ సూచన**

బంగారం కొనుగోళ్లు, విదేశీ మారకం, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ సందర్భంగా దేశ ప్రజలకు ఒక కీలక విజ్ఞప్తి చేస్తున్నాను. దేశం నుంచి విదేశీ మారక ద్రవ్యం బయటకు వెళ్లకుండా ఉండాలంటే బంగారం దిగుమతులు తగ్గాలి. అందుకే పండుగలు లేదా శుభకార్యాల సమయంలో బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు నిలిపివేయాలి. విదేశీ పర్యటనలు, విదేశాల్లో జరిగే వివాహ వేడుకలను తగ్గించుకోవడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు చేయూతనివ్వాలని' ప్రధాని మోదీ కోరారు.

**- అంతర్జాతీయ సవాళ్లు - ఇంధన భద్రత**

'కొవిడ్19 తరువాత తలెత్తిన పరిస్థితులు, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాల వల్ల సప్లై చైన్ దెబ్బతిని పొరుగు దేశాల్లో చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. అయితే, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల ఆ ధరల భారం ప్రజలపై పడకుండా చూశాం. చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. రైల్వేల్లో కూడా డీజిల్ వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తున్నాం. భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ అవసరం మరింత తగ్గుతుందని, తద్వారా విలువైన విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని' ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

**- స్వయం సమృద్ధి.. స్వదేశీ నినాదం**

వంటనూనె వంటి నిత్యావసరాల దిగుమతుల్లో భారత్ స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని మోదీ పేర్కొన్నారు. విదేశాల్లో యూరియా ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కానీ భారత్‌లో మాత్రం రైతులకు రూ. 300 లోపు ధరకే అందిస్తున్నట్లు తెలిపారు. ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూసారాన్ని కాపాడుకోవాలని సూచించారు. స్వదేశీ అనేది కేవలం బీజేపీ నినాదం కాదని, అది దేశ విధానమని స్పష్టం చేశారు. నిత్యావసరాల్లో భారత వస్తువులు, ఉత్పత్తులకే ప్రాధాన్యత ఇస్తామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

**- తెలంగాణ బీజేపీకి అండగా నిలిచింది**

'గతంలో దేశంలో బీజేపీకి కేవలం 2 పార్లమెంట్ సీట్లు మాత్రమే ఉండేవి. అప్పుడు ఒక్క ఎంపీ సీటు తెలంగాణ నుంచే అందించి మమ్మల్ని ఆశీర్వదించారు. బీజేపీకి నమ్మకం, ఆశ, అవకాశం ఇచ్చింది తెలంగాణ ప్రజలు. మాకు అవసరం వచ్చినప్పుడు తెలంగాణ ప్రజలు అండగా నిలిచారు. ఇప్పుడు మేం వారికి అండగా నిలిచి అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఇప్పుడు పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు బీజేపీ నుంచి ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంది. కుటుంబ రాజకీయాలకు రాష్ట్ర ప్రజలు చెక్ పెట్టారు. అభివృద్ధి కావాలంటే వచ్చేసారి బీజేపీని గెలిపించండి. అస్సోంలో పదేళ్ల కిందట బీజేపీ హవా లేదు. కానీ ఇప్పుడు వరుసగా మూడోసారి అస్సోంలో బీజేపీ ఘన విజయం సాధించి అధికారం నిలబెట్టుకుంది. పశ్చిమ బెంగాల్‌లో కేవలం ముగ్గురు ఎమ్మెల్యేలు ఉండేవారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బెంగాల్‌లో 200కు పైగా స్థానాల్లో విజయాన్ని అందించారని' ప్రధాని మోదీ గుర్తుచేశారు.

# కర్ణాటక మంత్రి సుధాకర్ కన్నుమూత.. నివాళులర్పించిన కర్ణాటక గవర్నర్, సీఎం


కర్ణాటకలో విషాదం జరిగింది. కాంగ్రెస్ నేత, కర్ణాటక ప్లానింగ్ అండ్ స్టాటిస్టిక్స్ మంత్రి డీ సుధాకర్ (66) అనారోగ్యంతో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బెంగళూరులోని క్రిష్ణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చికిత్స పొందుతూ ఆదివారం వేకువ ఝామున తుదిశ్వాస విడిచారు. రెండు నెలలుగా ఆయన ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది.ఆయన ముందుగా మోకీలు ఆపరేషన్ కోసం ఆస్పత్రిలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు లంగ్ సమస్య ఉన్నట్లు గుర్తించి, చికిత్స అందించారు. సుధాకర్ కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో సీనియర్ లీడర్. ఆయన చిత్రదుర్గ జిల్లాలోని హిరియూర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. సుధాకర్ మరణంపై కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ స్పందించారు. సుధాకర్ ఇంటికి వెళ్లి ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. అలాగే, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా సుధాకర్ నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. సుధాకర్ మృతితో రాష్ట్రం ఒక గొప్ప పరిపాలకుడిని కోల్పోయిందని సిద్ధరామయ్య అన్నారు.ఆయన తన మంత్రివర్గంలో రెండుసార్లు పని చేశారని గుర్తు చేశారు. అలాగే, సుధాకర్ మరణంపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం తీరని లోటని అన్నారు. తమ క్యాబినెట్ మినిస్టర్ అయిన సుధాకర్ మరణం తననెంతో కలచివేసిందన్నారు. ఆయన మృతిపై కుటుంబ సభ్యులకు సంతాపం ప్రకటించారు.

# విజయ్ క్యాబినెట్‌లో ఏకైక మహిళా మంత్రి ఎస్ కీర్తన..

చెన్నై: తమిళనాడులో ఎట్టకేలకే టీవీకే నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఆ పార్టీ అధినేత విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కొత్తగా ఏర్పడిన క్యాబినెట్‌లోని తొమ్మిది మంది మంత్రులలో ఎస్ కీర్తన ఒకరు. (ా ఖవవతీష్ట్రుఖు) ఆదివారం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సీఎం విజయ్, ఇతర మంత్రులతో పాటు ఆమె కూడా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త ప్రభుత్వం పాలనలో ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. 'ఇది నమ్మశక్యం కానిది, ఎందుకంటే మరే ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి క్యాబినెట్ మంత్రి ఉండరు. మాకు ఎవరూ ఇంతటి అవకాశం ఇవ్వరు. మేం ప్రభుత్వాన్ని ఎంత బాగా నడపగలమో ప్రపంచానికి చూపించబోతున్నాం' అని మీడియాతో ఆమె అన్నారు.కాగా, భారత దేశానికి 'బాణసంచా రాజధాని'గా పిలిచే తమిళనాడులోని శివకాశి నియోజకవర్గం నుంచి టీవీకే ఎమ్మెల్యేగా 29 ఏళ్ల కీర్తన ఎన్నికయ్యారు. 11,697 ఓట్ల తేడాతో ఆ స్థానంలో ఆమె గెలిచారు. శివకాశి నియోజకవర్గంలో ఇప్పటి వరకు విజయం సాధించిన ఏకైక మహిళా ఎమ్మెల్యే కూడా. తద్వారా ఆ నియోజకవర్గంలో దాదాపు ఏడు దశాబ్దాల పురుషాధిక్యతకు ఆమె ముగింపు పలికారు.మరోవైపు పోస్ట్ గ్రాడ్యుయేట్ అయిన కీర్తన, సీఎం విజయ్ క్యాబినెట్‌లో అత్యంత పిన్న వయస్కురాలే కాకుండా ఏకైక మహిళా మంత్రి. బహుభాషలలో అనర్గళంగా మాట్లాడగల ఆమె, ప్రధానంగా హిందీ భాషపై తనకున్న పట్టుతో అందరి దృష్టిని ఆకర్షించారు. హిందీని వ్యతిరేకించే తమిళనాడులో ఇది ప్రాధాన్యత సంతరించుకున్నది.అయితే తన పార్టీ ప్రాతినిధ్యాన్ని ప్రతిచోటా, భారతదేశమంతటా, చివరకు ఇతర దేశాలలో కూడా విస్తరించాలని తాను కోరుకుంటున్నానని కీర్తన తెలిపారు. అందుకే తాను హిందీలో మాట్లాడుతున్నానని చెప్పారు. 'మా నాయకుడి గురించి ప్రతి ఒక్కరికీ తెలియాలి. నా పార్టీ గురించి ప్రతి ఒక్కరికీ తెలియాలి. రాజకీయాలంటే భయపడకూడదు. ప్రతి ఒక్కరూ రాజకీయాల్లోకి రావాలి. నేను కేవలం ఒక ఉదాహరణ మాత్రమే. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రాజకీయాల్లో చేరాలని నేను కోరుకుంటున్నా' అని మీడియాతో ఆమె అన్నారు.

# మరికొద్దిసేపట్లో బండి సంజయ్ కొడుకుపై సంచలన విషయాలు బయటపెడతా

**- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



ఓ బాలికపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు బండి సాయి భగీరథ్ లైంగికదాడి యత్నం చేసిన వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టిస్తోంది. ఈ ఘటనలో బండి సాయి భగీరథ్‌పై హైదరాబాద్ నగరంలోని పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పోక్సో (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్) కేసు నమోదైంది. బండి సాయి భగీరథ్‌ను అరెస్ట్ చేయాలంటూ ఇప్పటికే మహిళలు పేట్ బషీరాబాద్ ను పీఎస్‌ను ముట్టడించగా.. మరోవైపు బీఆర్ఎస్వీ నాయకులు డీజీపీ ఆఫీస్‌ను ముట్టడించారు.కాగా బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బండి సాయి భగీరథ్ దారుణాలను మీడియా ముఖంగా చెప్పారు. తాజాగా మరో ప్రకటన చేశారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడాను.. వారు తెలియజేసిన వివరాలు ఒళ్లు గగుర్పొడిచేలాగా ఉన్నాయని ఓ ప్రకటనలో తెలిపారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. మరికాసేపట్లో బండి సంజయ్ కుమారుడికి సంబంధించిన పోక్సో కేసుపై సంచలన విషయాలు బయటపెడతానన్నారు. ఈ నేపథ్యంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పబోయే కీలక విషయాలు ఏంటనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# హిరోషిమా, నాగాసాకి అణుబాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

1945 సంవత్సరం వస్తూ వస్తూనే జపాన్‌లో సామాన్యుల జీవితాలను నరకప్రాయం చేసింది. షాపుల్లో గుడ్లు, పాలు, టీ, కాఫీలు పూర్తిగా మాయమయ్యాయి. పాఠశాలల మైదానాల్లో, ఇంటి ఆవరణల్లో కూరగాయలు పెంచుకుని వాటినే తినేవారు. పెట్రోల్ సామాన్యులకు అందనంత ఖరీదైన వస్తువుగా మారిపోయింది. రోడ్లపై ఎక్కడా సొంత కార్లు పరుగులు తీస్తూ కనిపించేవి కావు. హిరోషిమా రహదారుల్లో ఎక్కడచూసినా సైకిళ్లలో, కాలినడకన వెళ్లే జనం, సైనికుల వాహనాలే కనిపించేవి. 1945 ఆగస్ట్ 6.. ఉదయం 7 గంటలకు దక్షిణం వైపు నుంచి వస్తున్న అమెరికా విమానాలను రాడార్లు పసిగట్టాయి. చెవులు చిల్లులు పడేలా హెచ్చరిక సైరన్ మోగింది. జపాన్ అంతటా రేడియో కార్యక్రమాలను నిలిపివేశారు. జపాన్‌లో అప్పటికే పెట్రోల్ నిల్వలు నిండుకున్నాయి. దాంతో ఆ విమానాలను అడ్డుకోడానికి జపాన్ తమ విమానాలను పంపించలేకపోయింది. 8 గంటలకు హెచ్చరిక సైరన్ ఆగింది. రేడియో కార్యక్రమాలు మళ్లీ మొదలయ్యాయి. 8 గంటల 9 నిమిషాలకు అమెరికా వైమానిక దళం కల్నల్ పాల్ టిబెట్స్ తన బీ–29 విమానం 'ఎనోలా గే' ఇంటర్ కమ్‌లో ఒక ప్రకటన చేశారు. 'మీ గాగుల్స్ తీసుకోండి, వాటిని మీ నుదుటిపై పెట్టుకోండి' అన్నాడు.



## కౌంట్ డౌన్ మొదలవగానే

'కౌంట్ డౌన్ మొదలవగానే, వాటిని మీ కళ్లకు పెట్టుకోండి. మీకు కింద భారీ వెలుగు కనిపించకుండా పోయేవరకూ వాటిని అలాగే ఉంచుకోండి'. విమానం పొట్టలో 3.5 మీటర్ల పొడవు, 4 టన్నుల బరువుతో బ్లూ–వైట్ రంగులతో ఉన్న 'లిటిల్ బాయ్' బాంబు ఉంది. దానిని టాప్ సీక్రెట్ మన్‌హాటన్ ప్రాజెక్ట్ కింద లాస్ అలామోస్, న్యూ మెక్సికోలో ఉన్న ప్రయోగశాలల్లో తయారు చేశారు. దాని తయారీని చాలా రహస్యంగా ఉంచారు. ఎంత రహస్యంగా అంటే, అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ మరణించాక, ఉపాధ్యక్షుడు హారీ ట్రూమెన్ కొత్త అధ్యక్షుడి బాధ్యతలు తీసుకునే వరకూ ఆయనకు కూడా దాని గురించి తెలీదు. 'ఎనోలా గే' కుడి రెక్క నుంచి పది మీటర్ల దూరంలో ఒక కిలోమీటర్ వెనుక 'గెట్ ఆర్టిస్ట్' అనే ఇంకో బీ–29 విమానం ఎగురుతోంది. అక్కడ మూడో బాంబర్ కూడా వెళ్తోంది. దానిని జార్జ్ మార్క్‌వర్డ్ నడుపుతున్నారు. ఆయనకు ఫొటోలు తీసే బాధ్యత మాత్రమే అప్పగించారు. సరిగ్గా 8 గంటల 13 నిమిషాలకు 'ఎనోలా గే, బాంబార్డియర్ మేజర్ టామ్స్ ఫ్రేబీకి హెడ్ ఫోన్లో 'ఇటీజ్ ఆల్ యువర్స్' అని కల్నల్ పాల్ టిబెట్స్ సందేశం వినిపించింది.. తర్వాత ఆయన ఇంటర్‌కామ్‌లో 'మీ గాగుల్స్ పెట్టుకోండి' అన్నాడు. ఫ్రేబీకి తన గాగుల్స్ నుంచి టార్గెట్ ఏఓఐ బ్రిడ్జ్ కనిపించగానే, 'ఐ హావ్ గాటిట్' అని అరిచాడు.



## హీరోషిమాపై పడిన లిటిల్ బాయ్

సరిగ్గా 8 గంటల 15 నిమిషాలకు 'ఎనోలా గే' నుంచి బయటకు వచ్చిన లిటిల్ బాయ్ హిరోషిమా మీద పడడం మొదలైంది.. 'ఎనోలా గే' నుంచి లిటిల్ బాయ్ కిందకు రావడానికి 43 సెకన్లు పట్టింది. గాలులు వేగంగా వీస్తుండడంతో అది తన లక్ష్యం ఏఓఐ బ్రిడ్జికి 250 మీటర్ల దూరంలో ఉన్న షీమా సర్జికల్ క్లినిక్ పైన పడింది. అది పేలినపుడు ఆ శక్తి 12,500 టన్నుల టీఎంటీతో సమానంగా ఉంది. ఆ ఉష్ణోగ్రత హఠాత్తుగా 10 లక్షల సెంటీగ్రేడ్‌కు చేరింది. 'ద గ్రేట్ ఆర్టిస్ట్'లో ఉన్న పైలెట్ మేజర్ చార్లెస్ స్వీనీ పైనుంచి చూసినపుడు విశాలంగా ఉన్న ఒక అగ్నిగోళం ఏర్పడడం కనిపించింది. ఒకే ఒక్క క్షణంలో నగరంలోని కాంక్రీట్ భవనాలు తప్ప భూమిపై వస్తువులన్నీ మాయమైపోయాయి. విస్ఫోటనం తీవ్రతతో గ్రౌండ్ జీరో నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న



అన్ని భవనాల కిటికీ అద్దాలూ ముక్కలైపోయాయి.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది?

హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్



సందేశం పంపించాడు.

ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది.?

హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం

జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్



పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## బాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

జపాన్ నౌకా దళం డ్రాఫ్ట్‌మెన్ సుతోమూ యామాగూచీ దృష్టి పైన ఎగిరే విమానంపై పడింది. విమానం నుంచి ఒక చిన్న నల్లటి వస్తువు కింద పడుతుండడం కనిపించింది. తర్వాత క్షణంలోనే అతడికి కళ్ల ముందు చూపు పోయేంత వెలుగు వచ్చింది. అతడి అవయవాలన్నీ పనిచేయడం మానేశాయి. దాంతో చేతులతో కళ్లు మూసుకున్న అతడు నేలపై బోర్లా పడిపోయాడు. కింద భూమి కంపించడంతో యామాగూచీ సుమారు అర మీటరు ఎత్తుకు ఎగిరిపడ్డాడు. తను తిరిగి కళ్లు తెరిచినప్పుడు చుట్టూ అంధకారం అలుముకుని ఉంది. హఠాత్తుగా అతడికి తన ఎడమ వైపున, ఎడమ చేతి దగ్గర భరించలేనంత వేడిగా అనిపించింది. వాంతి చేసుకోవాలనిపిస్తోంది. కళ్లు తిరుగుతున్నాయి. స్పృహ తప్పుతోంది. అప్పుడే అతడికి కొంత దూరంలో ఒక చెట్టు కనిపించింది. దాని ఆకులన్నీ పూర్తిగా రాలిపోయి ఉన్నాయి. ఆ చెట్టు వరకూ వెళ్లడానికి అతడు తన బలమంతా




ఉపయోగించాడు. ఎలాగోలా అక్కడికి చేరుకుని దాని మొదలు దగ్గర కూచున్నాడు. అప్పటికే అతడి గొంతు పూర్తిగా ఎండిపోయింది. దాహంతో తపించి పోతున్నాడు.

## బతికి బయటపడినా

హిరోషిమా తూర్పు ప్రాంతంలో ఒక రైలు నగరం వైపు వస్తోంది. సైనికులు హఠాత్తుగా వెళ్తున్న ఆ రైలును ఆపేశారు. లోపల ఉన్న వాళ్లందర్నీ కిందకు దించేసి వెళ్లిపొమ్మన్నారు. డబ్బాలను ఇంజన్ నుంచి వేరు చేసి, అక్కడే ఆపేశారు. కానీ ఇంజన్ మాత్రం ముందుకెళ్లిపోయింది. కానీ అది ఎంతో దూరం వెళ్లలేకపోయింది. ఎందుకంటే కాలినడకన వెళ్లే వారితో ఆ రైల్వే లైన్ అంతా నిండిపోయి ఉంది.వారిలో కొంతమంది ముఖం నుంచి చర్మం ఊడిపోయింది. కొంతమంది చేతులు విరిగిపోయి



శరీరానికి వేలాడుతున్నాయి. కొంతమంది చాలా నెమ్మదిగా నడుస్తున్నారు. వాళ్లందరి నోటి నుంచి ఒకే మాట వస్తోంది. 'నీళ్లు.. నీళ్లు కావాలి.'

## నేను చనిపోతానా.?


అణుబాంబు విస్ఫోటనంతో ఏర్పడిన మేఘాల వల్ల సుమారు 11 గంటలకు హీరోషిమాలో భారీ వర్షం కురవడం మొదలైంది. ఆ వర్షం నల్లగా పడుతోంది. దానిలో దుమ్ము, ధూళి, విస్ఫోటనంతో ఉత్పన్నమైన రేడియో ధార్మిక లక్షణాలు ఉన్నాయి. నిజానికి, ఆ వర్షం చిక్కగా ఉన్న నల్లటి రంగులా ఉంది. గ్రీజులా ఉన్న ఆ వర్షంతో గోడలపై, బట్టలపై మరకలు పడ్డాయి. అక్కడ ఆకులు లేని చెట్టు కింద కూచున్న యామాగూచీ మాత్రం రేడియో యాక్టివ్ వర్షంలో తడవకుండా ఉండగలిగాడు. కాస్త దూరంలోనే ఒక గుంత కనిపించిండంతో అక్కడికి పాక్కుంటూ వెళ్లాడు. అక్కడ ఒక మహిళ ఉంది. ఆమె బట్టలన్నీ కాలిపోయాయి. చర్మం కూడా కమిలి ఎర్రగా అయిపోయింది. ఆమె లేవాలని ప్రయత్నించింది. కానీ పడిపోయింది. లేవలేని స్థితిలో 'సాయం చేయండి, సాయం చేయండి' అంటోంది. యామాగూచీని చూడగానే గొంతు తెచ్చుకున్న ఆమె 'నేను చనిపోబోతున్నానా' అని అడిగింది. అప్పుడే అక్కడకు ఇద్దరు విద్యార్థులు వచ్చారు. వాళ్లకేం కాలేదు. వాళ్లు యామాగూచీతో 'మీరు బాగా కాలిపోయినట్టు కనిపిస్తున్నారు' అన్నారు. యామాగూచీ తన ముఖాన్ని మెల్లగా తడుముకున్నాడు. చర్మం ఊడి చేతికి వస్తున్నట్టు అనిపిస్తోంది. నల్లగా అయిపోయిన తన చేతులు అంతకంతకూ వాచిపోతున్నాయి. ఆ విద్యార్థులు యామాగూచీని తీసుకుని క్లినిక్ చేరారు. అక్కడ కాలిపోయిన శవాలు ఉన్నాయి. కొంతమంది చేతులు కాస్త కదులుతున్నాయి. కానీ ఎక్కువ మంది శరీరాలు ఎలాంటి చలనం లేకుండా ఉన్నాయి. అక్కడ ఒక కంపౌండర్ యామాగూచీ ముఖంపై



తెల్లటి క్రీమ్ రాశాడు. చేతికి కట్టు కట్టాడు. అక్కడ రెండు బిస్కెట్లు, కొన్ని నీళ్లు ఇచ్చారు. బిస్కెట్ కొరకగానే అతడు వాంతి చేసుకున్నాడు.

## హిరోషిమా విధ్వంసం చూసిన మొదటి విలేఖరి

స్థానిక విలేకరి 37 ఏళ్ల సాతోషీ నాకామురా ఆరోజు హీరోషిమాకు కాస్త దూరంలో ఉన్న తన స్నేహితుడి ఇంటికి వెళ్లడం వల్ల ప్రమాదం తప్పించుకున్నారు. హీరోషిమాపై అణుబాంబు పడినప్పుడు, ఆ ప్రభావంతో ఆయన నేలమీద పడ్డారు. తన ముఖానికి పగిలిన అద్దాలు గుచ్చుకున్నాయి. తర్వాత నాకామురా తన సైకిల్ తీసుకుని హీరోషిమా వైపు బయల్దేరారు. నాకామురా హీరోషిమా విధ్వంసాన్ని చూసిన తొలి విలేకరి అయ్యారు. ఆయన డోమీ వార్తా ఏజెన్సీకి ఒకాయామా ఆఫీసు నుంచి మొదటి వార్త డిక్టేట్ చేశారు. '8 గంటల 16 నిమిషాలకు శత్రువులు రెండు విమానాల్లో హీరోషిమాపై ఒక ప్రత్యేక బాంబు వేశారు. హీరోషిమా మొత్తం నాశనం అయిపోయింది. సుమారు లక్షా 70 వేల మంది చనిపోయారు' అని చెప్పారు. ఈ వార్త విన్న డోమీ బ్యూరో చీఫ్, నాకామురాతో అది నిజం కాదేమో అన్నారు. ఒక్క బాంబు వల్ల హీరోషిమాలో అంత



మంది చనిపోతారా? నీ రిపోర్టులో మృతుల సంఖ్య మార్చాలని చెప్పారు. ఎందుకంటే సైన్యం దాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేదు. దాంతో కోపం వచ్చిన నాకమూరా టెలిఫోన్లోనే 'సైనికులు మూరు?లు' అని గట్టిగా అరిచాడు.

## మూడు రోజుల తర్వాత నాగసాకి మీద పడిన 'ఫ్యాట్ మ్యాన్'

1945 ఆగస్టు 9 మధ్యాహ్నం. జపాన్‌లోని మరో నగరం నాగసాకిలో బీ–29 బాంబర్లు రెండో ఆటం బాంబు జారవిడిచాయి. అది కిందకు చేరడానికి 43 సెకన్లు పట్టింది. బాంబు విస్ఫోటనంతో కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ ధ్వంసమైపోయింది. ఉష్ణ కిరణాలు మనుషుల శరీరంలోని ప్రతి నీటిబొట్టునూ ఆవిరి చేశాయి. క్షణంలోనే చాలా మంది చనిపోయారు, జంతువులు మాడిపోయాయి. పేలుడు తీవ్రతకు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇళ్ల అద్దాలు కూడా ముక్కలైపోయాయి. విస్ఫోటనంతో ఎగసిన వెలుగు కొన్ని సెకన్లే ఉన్నా, దానివల్ల ఏర్పడిన వేడి చర్మంపై థర్డ్ డిగ్రీ బర్న్ వచ్చేలా కాల్చేసింది. బాంబు పడిన ప్రాంతానికి 500 మీటర్ల దూరంలో షిరోయామా ప్రైమరీ స్కూల్లో కాంక్రీట్ స్తంభాలు తప్ప వేరే ఏం మిగల్లేదు. అక్కడే నిలబడ్డ చియోకో ఇగాషిరా భయంకరమైన పేలుడు శబ్దాన్ని విన్నాడు. అప్పుడు తన వీపు నుంచి కొంత భాగం ఎగిరిపోయినట్టు అతడికి అనిపించింది. ఇగాషిరా వెంటనే కూతురికి తన శరీరాన్ని అడ్డుపెట్టి కవర్ చేశాడు. ఆ



సమయంలో ఆమె తలపై వెంట్రుకలన్నీ నిక్కబొడుచుకున్నాయి. కనుబొమల్లో ఒక్క వెంట్రుక కూడా మిగల్లేదు. ఇగాషిరా సాయం కోసం అరవాలని ప్రయత్నించాడు. కానీ తన నోటి నుంచి మాట రాలేదు.

## క్షణంలో నాగాసాకి నేలమట్టం

బాంబు పడిన కేంద్రానికి కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ వేడికి ఆవిరైపోయింది. అన్నీ కాలి బూడిదైపోయాయి. మైక్రో సెకను లోపలే నాగాసాకీ జైలులోని మూడు భవనాలు నేలమట్టం అయ్యాయి. జైల్లో ఉన్న ఒక్కరు కూడా బతకలేదు. రూట్ నంబర్ 206లో కరెంటుతో నడిచే ట్రామ్ నామరూపాలు లేకుండా పోయింది. నాగసాకీ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో డాక్టర్ తకాషీ నగాయీ తన తరగతిలో ప్రాక్టీస్ చేయించడం కోసం కొన్ని ఎక్స్ రే ఫిల్ములు వెతుకుతున్నారు. అప్పుడే అతడికి చూపు పోగొట్టేంత వెలుగు కనిపించింది. ఆ పేలుడు తీవ్రతతో కిటికీ అద్దాలు పగిలి గది లోపలికొచ్చి పడ్డాయి. ఆ కిటికీల నుంచి గాలి వేగంగా లోపలికొచ్చింది. డాక్టర్ తకాషీ గాల్లో ఎగిరి



పడ్డారు. ఆయన ముఖంపై కుడివైపు కోసుకుపోయింది. ముఖమంతా వేడిగా ఉన్న రక్తం కారుతోంది. అంతగా గాయపడ్డా తనకు ఎలాంటి నొప్పీ లేకపోవడం ఆయనకు ఆశ్చర్యం కలిగించింది.

## ఒకటిన్నర కిలోమీటర్ దూరం వరకూ

ఆస్పత్రి బయట ఏ వస్తువూ గుర్తించేలా లేదు. అక్కడే ఉన్న సునియో తోమీతా కింద పడిన తన స్నేహితుడు కామోతోను తన భుజాలపై ఎత్తుకోడానికి ప్రయత్నించాడు. కానీ అతడి చేతులకు స్నేహితుడి మాంసం మాత్రమే వచ్చింది. కామోతో మళ్లీ కింద పడిపోయాడు. చనిపోతున్న వారికి, చనిపోయిన వారికి నోటి నుంచి రక్తం వచ్చింది. తోమీతా వాళ్ల మధ్యకు వెళ్లి నీళ్లు అందించాడు. వారికి ఏం కాదని చెప్పే ప్రయత్నం చేశాడు. కానీ కాసేపటికి అతడు, ప్రొఫెసర్ సికీ మాత్రమే ప్రాణాలతో మిగిలారు. ఆయన చుట్టూ సుమారు 20 శవాలు పడున్నాయి. ఎక్కడ చూసినా మంటలు చెలరేగుతున్నాయి. విస్ఫోటనం జరిగిన స్థలం నుంచి సుమారు ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న ఒక టార్పెడో ఫ్యాక్టరీలో మిత్సుయీ తకీనో కూడా స్పృహతప్పి నేలపై పడిపోయింది. ఆమెకు స్పృహ వచ్చినపుడు చుట్టూ జనాల అరుపులు, కేకలు వినిపిస్తున్నాయి. ఆమె పైనంతా శిథిలాలు పడున్నాయి. ఆమె కష్టంగా తన కుడి చేతిని తప్పించగలిగింది, కానీ కింద నేలపై ఆమెకు తడిగా ఏదో తగిలింది. తడిమి చూసినపుడు, నేలపై తన రక్తమే ఉందని, తను రక్తపు మడుగులో ఉన్నానని ఆమెకు తెలిసింది.

**( క్రేక్ కోలీ పుస్తకం 'నాగాసాకీ', జేమ్స్ డెల్‌గా ర్డో పుస్తకం 'న్యూక్లియర్ డాన్', చికాసావు మోరాసామీ పుస్తకం 'ద వైట్ స్కై ఇన్ హిరోషిమా' ఆధారంగా )**

## ఆగస్ట్ నుంచి మూసీ ప్రాజెక్టు పనులు ప్రారంభం

**హైదరాబాద్,** మూసీ నది సుందరీకరణకు ముహూర్తం ఖరారైంది. ఈ ఏడాది ఆగస్ట్ నుంచి మూసీ ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నాయి.మూసీ ప్రాజెక్టుపై చర్చించేందుకు కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ వివరాలను అధికారులు మంత్రులకు అందజేశారు. ఈ నేపథ్యంలో తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఆగస్ట్ నుంచి పనులు ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.మూసీ నది సుందరీకరణ దిశగా అడుగులు పడుతున్నాయి. మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టు నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమై వివిధ అంశాలపై చర్చించింది. ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ పరిశీలించింది. ఈ నేపథ్యంలోనే తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. తొలి దశ పనులకు సంబంధించి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకుతో చర్చలు ముగిసినట్లు అధికారులు మంత్రులకు తెలియజేశారు.మరోవైపు ప్రాజెక్టు తొలిదశలో నిర్మాణాలపై ప్రభావం లేని ఐదు కిలోమీటర్ల మేరకు పనులు ప్రారంభించాలని కేబినెట్ సబ్ కమిటీ అధికారులను ఆదేశించింది. నిర్మాణాలపై తక్కువగా ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని కేబినెట్ సబ్ కమిటీ సూచించింది. మరోవైపు ఆగస్టు నెల నుంచి పనులను ప్రారంభించి.. 2027 డిసెంబర్ నాటికల్లా పూర్తిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టు ప్రజా భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, వారి ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రాజెక్టును రూపొందించాలని అధికారులకు స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రాజెక్టు అలైన్‌మెంట్‌లో మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా చూడాలని అధికారులకు స్పష్టం చేసింది.మరోవైపు మొత్తం 55 కిలోమీటర్ల మేరకు మూసీ ప్రాజెక్టును చేపడుతున్నారు. 5 దశల్లో ఈ ప్రాజెక్టు పనులు జరగనున్నాయి. తొలి దశలో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌ల నుంచి బాపుఘాట్ వరకూ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రాజెక్టులో భాగంగా మూసీ నదిలోని చెత్తను తొలగిస్తారు. రివర్ బెడ్ ప్రొఫైలింగ్ చేపడతారు. రిటైనింగ్ వాల్స్, రెండు వైపులా రహదారులు, మురుగు కాలువలు, బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపడతారు.డిసెంబర్ 2027 నాటికల్లా ప్రాజెక్టును పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతోంది

## కాంగ్రెస్ పార్టీలో పదవుల చిచ్చు

**హైదరాబాద్,** అధికారంలోకి వచ్చిన తర్వాత పదవుల పంపకం అనేది ఏ పార్టీకైనా ఒక కత్తిమీద సాము లాంటిదే. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉండి, కష్టకాలంలో పార్టీ జెండా మోసిన అసలైన కార్యకర్తలకు గుర్తింపు దక్కనప్పుడు వారిలో ఆవేదన కలగడం సహజం. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో కనిపిస్తున్న ఈ పరిణామాలు చూస్తుంటే, పార్టీని గెలిపించిన 'గ్రౌండ్ లెవల్' నేతలు ఇప్పుడు తమ ఉనికి కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అర్థమవుతోంది. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత అసంతృప్తి చల్లారకముందే, ఇప్పుడు ఖమ్మం, మంచిర్యాల జిల్లాల్లో కూడా అసమ్మతి సెగలు రేగడం గమనార్హం తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో పదవుల పంపకం చిచ్చు రేపుతోంది. క్షేత్ర స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన తమను విస్మరించి, కొత్తగా వచ్చిన వారికి లేదా ఒకే వర్గానికి పెద్దపీట వేస్తున్నారని సీనియర్ నాయకులు మండిపడుతున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో రాజీనామాల పర్వం కొనసాగుతుండడం పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారింది. ఖమ్మంలో రేణుకా చౌదరి వర్గం ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న రేణుకా చౌదరి వర్గం ఇప్పుడు బహిరంగంగానే తమ నిరసనను వ్యక్తం చేస్తోంది. జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీల్లో రేణుకా చౌదరి వర్గానికి చెందిన ఒక్క నేతకు కూడా పదవి దక్కకపోవడంపై ఆ వర్గం తీవ్ర ఆగ్రహంతో ఉంది. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. 'పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పనిచేసిన మాకు గుర్తింపు ఎక్కడ?' అని వారు నిలదీస్తున్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఎమ్మెల్యే వినోద్ గెలుపునకు అహర్నిశలు శ్రమించిన సీనియర్లను కాదని, కొత్త వారికి పదవులు కట్టబెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలకు నిరసనగా కాసిపేట మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు పార్టీకి రాజీనామా చేశారు. ఇది పార్టీ క్యాడర్‌లో గందరగోళానికి దారితీస్తోంది. నిజమైన కార్యకర్తల ఆవేదన పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేసిన వారు ఇప్పుడు తమను 'సెకండ్ క్లాస్' సిటిజన్స్‌లా చూస్తున్నారని భావిస్తున్నారు. పదవులన్నీ కేవలం ఒకే వర్గానికి లేదా ఒకే నాయకుడి అనుచరులకే ఎలా ఇస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత పెరగడం, పాత తరం నాయకులను పక్కన పెట్టడం వల్ల పార్టీ అంతర్గత క్రమశిక్షణ దెబ్బతింటోందని విశ్లేషకులు భావిస్తున్నారు. జీవన్ రెడ్డి వంటి ఉద్ధండులే పార్టీని వీడుతున్నారనే వార్తల నేపథ్యంలో, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ అసమ్మతిని ఎలా చల్లారుస్తారన్నది ఆసక్తికరంగా మారింది. జిల్లాల్లో పేరుకుపోయిన ఈ అసంతృప్తిని త్వరగా పరిష్కరించకపోతే, అది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## హైదరాబాద్‌లో నీటిగండం..

**హైదరాబాద్ :** ఎండ తీవ్రత ఎలా పెరుగుతుందో.. హైదరాబాద్ లో నీటి కష్టాలు కూడా అలాగే పెరుగుతున్నాయి. ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. వేసవి ఇంకా ముగియకముందే భూగర్భ జలాలు ఇంత దారుణంగా అడుగంటిపోవడం రాబోయే రోజుల్లో ఎదురయ్యే నీటి ఎద్దడికి ముందస్తు హెచ్చరికగా కనిపిస్తోంది. నగరం కాంక్రీట్ అడవిలా మారుతున్న తరుణంలో, వర్షపు నీరు భూమిలోకి ఇంకే మార్గం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తుతోందన్నది కాదనలేని వాస్తవం. హైదరాబాద్ మహానగరంలో భూగర్భ జల మట్టాలు ప్రమాదకర స్థాయికి పడిపోతున్నాయి. కేవలం ఒక్క నెలలోనే నీటి మట్టం గణనీయంగా తగ్గిపోవడం గ్రేటర్ వాసులను భయాందోళనలకు గురిచేస్తోంది. భూగర్భ జల శాఖ తాజా గణాంకాల ప్రకారం, నగరంలోని మెజారిటీ ప్రాంతాల్లో బోర్లు ఎండిపోయే పరిస్థితి కనిపిస్తోంది. ప్రమాదకర స్థాయికి నీటి మట్టాలు నగరంలోని వివిధ ప్రాంతాల్లో భూగర్భ జలాల పరిస్థితి ఇలా ఉంది. హైదరాబాద్‌లోని సుమారు 80 శాతం ప్రాంతాల్లో భూగర్భ జలాలు 10 మీటర్ల కంటే తక్కువ లోతుకు పడిపోయాయి. దీనివల్ల సాధారణ బోర్ల నుంచి నీరు రావడం కష్టతరంగా మారింది. నగర శివార్లలోని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ఇక్కడ భూగర్భ జలాలు ఏకంగా 32 మీటర్ల (సుమారు 105 అడుగులు) లోతుకు పడిపోయాయి. అంటే ఇక్కడ నీరు దొరకాలంటే భూమిని మరింత లోతుగా తవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేగంగా మారుతున్న గణాంకాలు గతంతో పోలిస్తే ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గే వేగం పెరగడం నిపుణులను ఆశ్చర్యపరుస్తోంది. గత నెల రోజుల్లోనే పలు ప్రాంతాల్లో నీటి మట్టం సగటున 2 మీటర్ల మేర తగ్గడం గమనార్హం. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో భూగర్భంలో నీటి ఒత్తిడి పెరిగి, ఉన్న వనరులు కూడా త్వరగా హరించుకుపోతున్నాయి. దీనివల్ల ట్యాంకర్ల మీద ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. పరిష్కార మార్గాలు నీటి మట్టాలు ఇంత వేగంగా పడిపోవడానికి ప్రధాన కారణాలను అన్వేషించి పరిష్కరించుకోవాలి. నగరంలో విచ్చలవిడిగా సాగుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణాలు, వందలాది బోర్లు వేయడం వల్ల భూగర్భ జలాలు త్వరగా అయిపోతోంది. భారీ వర్షాలు కురిసినప్పుడు ఆ నీటిని భూమిలోకి ఇంకించే 'రెయిన్ వాటర్ హార్వెస్టింగ్' గుంతలు చాలా చోట్ల పనిచేయకపోవడం లేదా అసలు లేకపోవడం ప్రధాన సమస్య. నీటిని నిల్వ చేసే చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికావడంతో భూగర్భ జలాలు పునరుద్ధరణ కావడం లేదు. హైదరాబాద్‌లోని ఈ పరిస్థితి రాబోయే రోజుల్లో కేప్ టౌన్ వంటి 'డే జీరో' (నీరు పూర్తిగా అయిపోయే రోజు) పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉంది. ప్రతి ఇంటిలో వర్షపు నీటి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం, నీటిని పొదుపుగా వాడుకోవడం ద్వారానే మన నగరాన్ని నీటి సంక్షోభం నుంచి కాపాడుకోగలం.

## సముద్రంలో అంతు చిక్కని వైరస్

**హైదరాబాద్,** దేశంలోని ప్రధాన నగరాలతో పోటీపడుతూ హైదరాబాద్‌లో నేరాల రేటు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఔఅఖీః) విడుదల చేసిన 2024 నివేదిక ప్రకారం, నగరంలో ఆర్థిక నేరాలు, సైబర్ మోసాలు , చిన్నారులపై జరుగుతున్న అరాచకాలు పెరిగాయి.తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం, ఆన్‌లైన్ గేమింగ్, , వ్యసనాల కారణంగా చిన్నారులు నేరాల బాట పడుతున్నారు. ముఖ్యంగా 12-14 ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లలు చిన్న చిన్న దొంగతనాల నుండి హత్యలు, అరాచకాల వరకు పాల్పడుతుండటం గమనార్హం. 2023లో చట్టంతో విభేదించిన బాలల కేసులు 180 నమోదు కాగా, 2024 నాటికి ఆ సంఖ్య 316కు చేరింది.ఆర్థిక నేరాల విషయంలో ముంబై తర్వాత హైదరాబాద్ రెండో స్థానంలో నిలిచింది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయనే ఆశతో సామాన్యులు సైబర్ మాయగాళ్ల చేతిలో చిక్కి కోట్లాది రూపాయలు నష్టపోతున్నారు. సైబర్ నేరాల్లో నగరం దేశంలోనే మూడో స్థానంలో ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.నగరంలోని బహిరంగ ప్రదేశాలు, రద్దీ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారులపై వేధింపులు అధికమవుతున్నాయి. 2024లో నగరంలో 149 లైంగిక వేధింపుల కేసులు, 358 అత్యాచార కేసులు నమోదయ్యాయి. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తల వ్యాప్తిలో కూడా హైదరాబాద్ దేశంలోనే తొలి స్థానంలో నిలవడం గమనార్హం.నేరాలు భారీగా నమోదవుతున్నప్పటికీ, వాటిపై ఛార్జిషీట్లు దాఖలు చేయడంలో మాత్రం జాప్యం జరుగుతోందని నివేదిక పేర్కొంది. 2024లో నమోదైన మొత్తం నేరాల్లో కేవలం 56.9 శాతం కేసుల్లోనే ఛార్జిషీట్లు దాఖలయ్యాయి. పెరుగుతున్న ఈ నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సర్వరోగ నివారిణీ యోగా..

# 30 రోజులు చేశారంటే..!




యోగాలో భాగంగా ధ్యానం, ప్రాణాయామం వల్ల మానసిక ప్రశాంతతా చేకూరుతుంది. శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఆరోగ్యవంతులుగా మారేందుకు దోహదం చేస్తుందని యోగ శాస్త్రనిపుణులు చెబుతున్నారు. వరుసగా 30 రోజుల పాటు యోగా అభ్యాసం చేస్తే మీ శరీరంతో పాటు ఆరోగ్యంలో కూడా మీరు ఊహించని మార్పులను గమనిస్తారు. శారీరక, మానసిక ఆరోగ్యాలను పెంపొందించడంలో యోగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. రోజూ యోగా సాధన చేయడం ద్వారా రోగాలు దరిచేరవు. యోగాతో ఎలాంటి మానసిక సమస్యలైన తొలగిపోతాయని నిపుణులు చెబుతున్నారను. దీర్ఘకాలిక వ్యాధులను కూడా నయం చేయగల మహత్తర శక్తి యోగాకు ఉందని పలు పరిశోధనల్లో తేలింది. దీర్ఘకాలిక వ్యాధుల వల్ల కండరాలు బలహీన పడుతాయి. యోగాలో తేలికపాటి ఆసనాలు వేయడం వల్ల కండరాలు బలోపేతం అవుతాయి. అలాగే.. ధీర్ఘకాల నొప్పులు కూడా తగ్గుతాయని చెబుతున్నారు. యోగా సాధన చేయడం వల్ల శ్వాసకోశ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. యోగా, శ్వాస వ్యాయామాలు వల్ల ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపడుతుంది. ఒత్తిడిని తగ్గి, శ్వాసకోశ కండరాలు బలోపేతమవుతాయి. ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సమతుల్యత సాధ్యమవుతుంది. యోగా ఒత్తిడిని తగ్గించడంలో, ఏకాగ్రతను పెంచడంలో, శారీరక బలాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. యోగా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అకారణంగా కలిగే కోపం, ద్వేషం లాంటి దరి చేరకుండా ఉంటుంది. కొందరికి చేస్తున్న పనులపై అస్సలు ఆసక్తి ఉండదు. అలాంటి వారు యోగా చేయడం వల్ల శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలిక యోగా మెదడును మెరుగుపరుస్తుంది. యోగా వృద్ధాప్యంలో జ్ఞాపకశక్తిని కాపాడుతుంది. వృద్ధాప్యంలో మెదడు ఆరోగ్యంగా ఉండడానికి, జ్ఞాపకశక్తి కోల్పోకుండా ఉండటానికి కూడా యోగా ఉపయోగపడుతుంది. యోగాలో భాగంగా ధ్యానం, ప్రాణాయామం వల్ల మానసిక ప్రశాంతతా చేకూరుతుంది. శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఆరోగ్యవంతులుగా మారేందుకు దోహదం చేస్తుందని యోగ శాస్త్రనిపుణులు చెబుతున్నారు. వరుసగా 30 రోజుల పాటు యోగా అభ్యాసం చేస్తే మీ శరీరంతో పాటు ఆరోగ్యంలో కూడా మీరు ఊహించని మార్పులను గమనిస్తారు.

## వర్షాకాలంలో దుస్తుల నుంచి దుర్వాసన వస్తుందా?



ఉతికిన తర్వాత సరిగ్గ ఆరకుంటే బట్టలు వాసన వస్తుంటాయి. వర్షం పడినప్పుడు ఎండ సరిగ్గా పడకపోవడం వల్ల బట్టలు సరిగ్గా ఆరిపోవు. దీంతో బట్టలు ఆరబెట్టడానికి చాలా సమయం పడుతుంది. సరిపడా వెలుతురు, గాలి లేకపోవడం వల్ల ఉతికిన బట్టలు దుర్వాసన రావడం ప్రారంభిస్తాయి. మీరు కూడా ఈ సమస్యను. వర్షాకాలంలో బట్టలు ఆరబెట్టడం ఓ పెద్ద సమస్య. సరిగ్గ ఆరకుంటే బట్టలు వాసన వస్తుంటాయి. వర్షం పడినప్పుడు ఎండ సరిగ్గా పడకపోవడం వల్ల బట్టలు సరిగ్గా ఆరిపోవు. దీంతో బట్టలు ఆరబెట్టడానికి చాలా సమయం పడుతుంది. సరిపడా వెలుతురు, గాలి లేకపోవడం వల్ల ఉతికిన బట్టలు దుర్వాసన రావడం ప్రారంభిస్తాయి. మీరు కూడా ఈ సమస్యను ఎదుర్కొంటున్నారా? చాలా మంది బట్టలన్నింటినీ, తడి బట్టలతో సహా ఉతకడానికి ముందు ఒకే చోట కుప్పలుగా వేస్తారు. దీనివల్ల బట్టలలో బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు పెరుగుతాయి. దీనివల్ల బట్టలు దుర్వాసన రావడం ప్రారంభమవుతుంది. ఉతికిన తర్వాత కూడా ఈ వాసన పోదు. కాబట్టి ముందుగా బట్టలు కుప్పలుగా వేసే అలవాటును మానేయాలి. చాలా మంది డిటర్జెంట్ పౌడర్ కలిపిన తర్వాత గంటల తరబడి బట్టలను నీటిలో నానబెడతారు. ఎక్కువసేపు బట్టలను నానబెట్టడం మంచిది కాదు. వర్షాకాలంలో బట్టలను ఎక్కువసేపు నానబెట్టడం వల్ల బ్యాక్టీరియా పేరుకుపోతుంది. దీనివల్ల బట్టల నుంచి దుర్వాసన వస్తుంది. బట్టలు ఉతికేటప్పుడు డిటర్జెంట్‌లో బేకింగ్ సోడాను జోడించాలి. ఇది దుర్వాసనలను తగ్గించడంలో సహాయపడుతుంది. బట్టలు తాజాగా ఉంచుతుంది. బట్టల నుంచి దుర్వాసన రాకుండా నిరోధించడంలో వెనిగర్ కూడా సహాయపడుతుంది. దీని కోసం బట్టలు ఉతికిన తర్వాత శుభ్రం చేసిన నీటిలో అర కప్పు వెనిగర్ కలపాలి. లేదంటే బట్టలు ఉతికేటప్పుడు మీ డిటర్జెంట్‌లో వెనిగర్ జోడించండి. ఈ వెనిగర్ యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది బట్టలు దుర్వాసన రాకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. బట్టల దుర్వాసనను తగ్గించడానికి వాటిని పూర్తిగా ఆరబెట్టడం చాలా ముఖ్యం. ఇందు కోసం వర్షాకాలంలో తెరిచి ఉన్న కిటికీ కింద, బాల్కనీ లేదా ఫ్యాన్ కింద బట్టలు ఆరబెట్టవచ్చు. తద్వారా బట్టలు త్వరగా ఆరడమే కాకుండా దుర్వాసనను కూడా నివారిస్తుంది. మీ బట్టలు ఉతికిన తర్వాత, వాటిని సువాసనగల ఫాబ్రిక్ కండిషనర్‌లో కొద్దిసేపు నానబెట్టండి. ఇది మీ బట్టలు దుర్వాసన రాకుండా నిరోధించడంలో సహాయపడతాయి. కొంతమంది



# హెడ్‌ఫోన్స్ ఎక్కువగా వాడుతారా?

ఇయర్ బడ్స్, ఇయర్ ఫోన్స్ వాడేవారు తక్కువ శబ్దంలోనే ఉపయోగించండి. ఇయర్‌బడ్స్‌కి బదులుగా ఓవర్ ది ఇయర్ హెడ్‌ఫోన్స్ వాడటం మంచిది. చెవిపై పెట్టుకునే హెడ్‌ఫోన్స్ వల్ల ధ్వని చెవిలోకి నేరుగా వెళ్ళదు. కాబట్టి తక్కువ హాని కలుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, ఇయర్‌బడ్స్‌ను వాడిన తరువాత ఎప్పటి కప్పుడు శుభ్రం చేయటం తప్పనిసరి. లేదంటే, దుమ్ము పడితే చెవి ఇన్‌ఫెక్షన్లు కూడా తలెత్తే అవకాశం ఉంటుంది. ఇటీవల ఓ ప్రముఖ ఇన్‌ఫ్లుయెన్సర్ ఇయర్‌బడ్స్ వల్ల 45శాతం వినికిడి శక్తి కోల్పోయినట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ పోస్ట్ కాస్త వైరల్‌గా మారటంతో ఇయర్‌బడ్స్ వల్ల నిజంగానే చెవుడు వస్తుందా అనే ప్రశ్న తలెత్తుతుంది. 85 ఎదీ కంటే ఎక్కువ శబ్దం చెవులకు హానికరం అంటున్నారు వైద్య ఆరోగ్య నిపుణులు. తీవ్రమైన శబ్దాలు వినడం వల్ల చెవుల్లోని కణాలు దెబ్బతిని వినికిడి శక్తిని ప్రభావితం చేస్తాయని చెబుతున్నారు. వాల్యూమ్‌ను మీడియం స్థాయి కన్నా మించకుండా చూసుకోవటం చాలా ముఖ్యం. అందుకోసం ముందుగానే మీ వాల్యూమ్‌ను మీడియం స్థాయిలో సరి చేసి పెట్టుకోవాలి. ఇయర్‌బడ్స్ వల్ల శబ్ద తీవ్రత నేరుగా చెవి పొర, లోపలి చెవిపై పడుతుంది. అటువంటప్పుడు ఆ తీవ్రత చెవుల లోపలి భాగాలకు చాలా హానికరం. భారీ శబ్దాల వల్ల చెవి లోపల కణాలు కాలక్రమేణా దెబ్బతింటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇయర్‌బడ్స్ వల్ల వినికిడి శక్తి ఒకటి లేదా రెండు రోజుల్లో కాదు, దీర్ఘకాలికంగా వాడితే ప్రభావితం అవుతుంది. మీరు కూడా ఎక్కువ శబ్దంతో ఇయర్‌బడ్స్ వాడుతుంటే జాగ్రత్త. గంటల కొద్దీ ఇయర్‌ఫోన్స్‌ను వాడితే చెవులే కాదు, పరికరమూ దెబ్బతింటుంది.

ఇయర్‌బడ్స్ వాడక తప్పనిసరి అయితే, ఎక్కువసేపు వాడకుండా విరామం తీసుకుంటూ వాడండి. ఇయర్ బడ్స్, ఇయర్ ఫోన్స్ వాడేవారు తక్కువ శబ్దంలోనే ఉపయోగించండి. ఇయర్‌బడ్స్‌కి బదులుగా ఓవర్ ది ఇయర్ హెడ్‌ఫోన్స్ వాడటం మంచిది. చెవిపై పెట్టుకునే హెడ్‌ఫోన్స్ వల్ల ధ్వని చెవిలోకి నేరుగా వెళ్ళదు. కాబట్టి తక్కువ హాని కలుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, ఇయర్‌బడ్స్‌ను వాడిన తరువాత ఎప్పటి కప్పుడు శుభ్రం చేయటం తప్పనిసరి. లేదంటే, దుమ్ము పడితే చెవి ఇన్‌ఫెక్షన్లు కూడా తలెత్తే అవకాశం ఉంటుంది.

## తేనె స్వచ్ఛమైందని గుర్తించడం ఎలా..?

కానీ, నేటి కల్తీ ప్రపంచంలో తేనెను కూడా కల్తీ చేసి విక్రయిస్తున్నారు కొందరు కేటుగాళ్లు. అందుకే మీరు కొనుగోలు చేసే తేనె స్వచ్ఛమైనదా లేదా అని తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే.. మార్కెట్‌లో లభించే నకిలీ, కల్తీ తేనెను తాగితే అది ఆరోగ్యానికి మేలు చేయకపోగా, మరింత హాని కలిగించవచ్చు అంటున్నారు నిపుణులు. ప్రకృతి అందించే అద్భుతమైన ఆహారం తేనె.. అంతేకాదు.. ఇదో దివ్యౌషధం కూడా. ఎందుకంటే తేనెలో అనేక రకాల పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడతాయి. రోగ నిరోధక శక్తిని పెంచడం నుండి శరీరాన్ని శక్తివంతం చేయడం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. కానీ, నేటి కల్తీ ప్రపంచంలో తేనెను కూడా కల్తీ చేసి విక్రయిస్తున్నారు కొందరు కేటుగాళ్లు. అందుకే మీరు కొనుగోలు చేసే తేనె స్వచ్ఛమైనదా లేదా అని తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే.. మార్కెట్‌లో లభించే నకిలీ, కల్తీ తేనెను తాగితే అది ఆరోగ్యానికి మేలు చేయకపోగా, మరింత హాని కలిగించవచ్చు అంటున్నారు నిపుణులు.. స్వచ్ఛమైన తేనెను ఎలా గుర్తించాలో ఇక్కడ తెలుసుకుందాము. తేనె స్వచ్ఛతను గుర్తించేందుకు శుభ్రమైన గ్లాసులో నీటిని తీసుకోవాలి. అందులో ఒక చుక్క తేనె వేయాలి. అప్పుడు తేనె దిగువన స్థిరపడి నట్లయితే, అది స్వచ్ఛమైనది అని అర్థం. అలాకాకుండా, దిగువకు చేరకముందే నీటిలో కరిగితే ఆ తేనె కల్తీది అని గుర్తించాలి. స్వచ్ఛమైన తేనెలో, ఈగ పడిపోవడం వల్ల చిక్కుకుపోదు. తిరిగి ఎగిరిపోతుంది. స్వచ్ఛమైన తేనెను కళ్లకు రాసుకుంటే కొంచెం మంటగా ఉంటుంది. కానీ జిగురు ఉండదు. స్వచ్ఛమైన తేనె వల్ల దుస్తులకు మరక చేయదు. స్వచ్ఛమైన తేనె పారదర్శకంగా ఉంటుంది. గ్లాస్ ప్లేట్‌లో తేనె చుక్కలు వేస్తే, దాని ఆకారం పాములాగా మారితే ఆ తేనె స్వచ్ఛంగా ఉన్నట్లే. తేనెను వేడి చేసి లేదా బెల్లం, నెయ్యి, పంచదార, చక్కెర మిఠాయి, నూనె, మాంసం, చేపలు మొదలైన వాటితో తినకూడదు.



## శుక్ల బహుళ అష్టమి ప్రత్యేక పూజలు





యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవాలయమునకు అనుబంధంగా నిర్వహించబడుతున్న శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి శుక్ల అష్టమి, బహుళ అష్టమి రోజుల్లో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడనున్నవి. ఈ సందర్భంగా అష్టమి రోజున ఉదయం 8.00 గంటలకు శ్రీ శ్రీ శ్రీ పర్వతవర్ధిని అమ్మవారికి విశేష అభిషేక కార్యక్రమం నిర్వహించబడును. ఈ సేవలో పాల్గొనదలచిన భక్తులు రూ.500/- (దంపతులకు) టికెట్ ద్వారా సేవలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందవచ్చును. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా దేవస్థాన అధికారులు కోరుచున్నారు.

## ఘనంగా నంగునూరి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**నిరుపేదలకు అల్పాహారం పంపిణీ**



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ జన్మదినం పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయిత సత్యనారాయణ, దూబకుంట రుక్మయ్య, లక్ష్మణ్ మాట్లాడుతూ, నంగునూరి సత్యనారాయణ, నిత్యం ప్రజా సేవలో ఉంటూ, అభయ హస్తం మిత్ర బృందం ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, నంగునూరు విజయ్ , నర్సింలు, దూబకుంట లచ్చల్, రుక్మయ్య మల్లేశం నంగునూరు సత్యనారాయణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నాయకుడు తండా స్వామి గౌడ్ కు ఘన సన్మానం



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాండ స్వామి గౌడ్ జన్మదినం పురస్కరించుకొని ఆదివారం షామీర్ పేట కట్ట మైసమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించారు అనంతరం వారి అభిమానులు తాండ స్వామి గౌడ్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా తాండ స్వామి గౌడ్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, అమ్మవారి అనుగ్రహం అందరి పై ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ లక్ష్మణ్ గౌడ్, సిలివేరి ఇంద్ర గౌడ్, స్వామి గౌడ్, అంబుదాస్ గౌడ్, మహిపాల్ రెడ్డి,శైలేందర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## రాజశేఖర్ పంతులు కుమార్తె వివాహానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) రాజశేఖర్ పంతులు కుమార్తె వివాహ వేడుకకు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మోహనగరి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, అయిత సత్యనారాయణ, పాటు గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్ చక్ర హరి బాలరాజు కు కాంగ్రెస్ గౌరవం

### భట్రాజ్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియామకం

- భట్రాజ్ సమాజానికి గర్వకారణంగా చక్ర హరి బాలరాజ్ నియామకం
- పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడికి దక్కిన అత్యున్నత గుర్తింపు
- గాంధీభవన్ బాలరాజ్ పేరు చెబితే రాష్ట్ర నాయకులందరికీ తెలిసిన నిబద్ధత గల కాంగ్రెస్ సైనికుడులిమ కష్టసుఖాల్లో కాంగ్రెస్ జెండాను వదల్లేని కార్యకర్తకు దక్కిన గౌరవప్రదమైన పదవి
- గాంధీభవన్ నుంచి రాష్ట్ర స్థాయి గుర్తింపువరకు.. చక్ర హరి బాలరాజ్ సేవలకు కాంగ్రెస్ పెద్దల ప్రశంసలు






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా అహర్నిశలు శ్రమిస్తూ, పార్టీ కష్టసుఖాల్లో అండగా నిలిచిన గాంధీభవన్ చక్ర హరి బాలరాజుకు తెలంగాణ ప్రభుత్వం అత్యున్నత గౌరవాన్ని అందించిందని తెలంగాణ జర్నలిస్టు సంఘాల జేఏసీ రాష్ట్ర కో-కన్వీనర్ ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ పేర్కొన్నారు. తెలంగాణ భట్రాజ్ సమాజానికి గర్వకారణంగా చక్ర హరి బాలరాజ్ నియామకమన్నారు. కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్‌గా చక్ర హరి బాలరాజును నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని జీవితాంతం పార్టీ సిద్ధాంతాలకే కట్టుబడి పనిచేసిన నాయకుడు చక్ర హరి బాలరాజ్ అని, గాంధీభవన్ చక్ర హరి బాలరాజ్ అనే పేరు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుందని కీర్తి సంతోష్ రాజ్ తెలిపారు.

కాంగ్రెస్ నాయకులు మాత్రమే కాకుండా ఇతర పార్టీల నాయకులు కూడా చక్ర హరి బాలరాజ్ పేరు చెబితే ముందుగా గాంధీభవన్ బాలరాజ్ అనే పేరే గుర్తుకు వస్తుందని అన్నారు.పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చినా క్రమశిక్షణతో, నిష్ఠతో పూర్తి చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి బాలరాజ్ అని కొనియాడారు. కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర నాయకత్వం వరకు చక్ర హరి బాలరాజును గుర్తుపట్టని కాంగ్రెస్ నాయకుడు లేరని పేర్కొన్నారు.ఇలాంటి అంకితభావం గల నాయకుడిని గుర్తించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆశీర్వాదాలతో భట్రాజ్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమించడం భట్టరాజ్ సమాజానికి గర్వకారణమని తెలిపారు.కాంగ్రెస్ పార్టీని విశ్వసించి పార్టీ కోసం కష్టపడిన వారిని కాంగ్రెస్ ఎప్పటికీ మర్చిపోదని, బాలరాజ్ నియామకం అందుకు నిదర్శనమని ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా యావత్ భట్రాజ్ సంఘం తరపున సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్రాజు సంఘం రాష్ట్ర నాయకులు సమిదెశి ముత్యాలరాజు, అంబటి బాపిరాజు, జొన్నలగడ్డ మూర్తి రాజు, బిరుద రాజు వెంకట్ రాజు పాల్గొన్నారు.

## ఆదివారం కావడంతో యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు





యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి ఆలయానికి విచ్చేశారు. దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం పట్టిందని ఆలయ అధికారులు తెలిపారు. ఆర్జిత సేవలు, నిత్యా పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకుంటున్నారు భక్తులు రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నిత్యా కల్యాణం,లడ్డు ప్రసాదం కౌంటర్లు, సత్యనారాయణ స్వామి వ్రత మండపం,కొండక్రింద కల్యాణ కట్ట,పుష్కరిణి,వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది.

# “హ్యాపీ మదర్స్ డే”మమ్మీ

**- ముద్దం నర్సింహా యాదవ్**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ప్రపంచంలో ఏ బిడ్డ ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి “అమ్మ”ప్రేమ.దేశం ఏదైనా తల్లి పట్ల ప్రేమ పిల్లలకు అంతులేని అమృతం, అనురాగంతో కురిపించే ఆప్యాయత వెల కట్టలేనిది.సృష్టికి మూలం తల్లి.ఆ అమ్మ నీడలో పిల్లలు సమాజానికి ఆదర్శ మూర్తిగా ప్రఖ్యాతిగాంచిన వ్యక్తులుగా వెదజల్లుతారు.తల్లి ప్రేమ పిల్లలకు పునాది,అలాగే సంతోషం,ఆరోగ్యంగా ఉండాలని నిత్యం కోరుకునేది కన్న పేగు.మరో విషయం ఏమిటంటే ప్రతి వ్యక్తి వ్యక్తపరిచేది తనకు మొదటి గురువు,ప్రాణ స్నేహితులు, మార్గదర్శి అయిన నా ప్రాణం అయిన అమ్మ అంటారు.“మాతృదినోత్సవ”శుభాకాంక్షలు తెలుపుతున్న సమాజం.

**ముద్దం ఇంట్లో”మాతృ దినోత్సవ “వేడుకలు:**

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ నివాసంలో మాతృ దినోత్సవం సందర్భంగా తన తల్లికి పాద సేవ చేసే గంగాజలంతో కడిగి తలపైన చల్లుకున్నారు.ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన నా తల్లి ఋణం ఎన్ని జన్మలు ఎత్తిన తీర్చుకోలేనిది.అదిగాక నా కన్న పేగును(లక్ష్మీ )ప్రతి రోజూ ఉదయాన్నే భగవంతుని దీప ధూప నైవేద్యం కన్న ముందు నా తల్లి ఆశీర్వాదం తీసుకుని తర్వాత ఆ దేవ దేవుణ్ణి పూజిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.మరో విషయం ఏమిటంటే పసి ప్రాయంలోనే తన తల్లి నడక,ధైర్యం,సాహసం,దయ, ధర్మాన్ని వీడదంటు నేర్పిన మాటలు ఇప్పటికీ గుర్తు వస్తున్నాయని కన్నీటిపర్యంతమయ్యారు.త్యాగానికి ప్రేమకు మారుపేరు మాతృమూర్తేనని అన్నారు.తనకు జన్మనిచ్చిన తల్లి ఋణాన్ని తీర్చుకోలేనిదని ఆమె చేసిన సేవ,అలాగే కుటుంబాన్ని అంచెలంచెలుగా పైకి తీసుకువచ్చిన క్షణాలు మర్చిపోలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.సృష్టికి మూలం అమ్మేనని,అమ్మ లేనిదే జననం లేదని,వారి వృద్ధాప్యాన్ని అత్యంత ఆప్యాయంగా(పసిబిడ్డ) గౌరవంగా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సమాజానికి సందేశం అందజేశారు.




**మాతృ దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే:**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మాతృ దినోత్సవంసందర్భంగా వార్డు 3 బాలం రాయిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాతృమూర్తులను సన్మానించి అందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం ఎమ్మెల్యే శ్రీ గణేష్ పదుల సంఖ్యలో తల్లుల మధ్యలో మాతృ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసిసృష్టికి మూలం అయిన తల్లులకు తినిపించారు.వృద్ధాప్య మహిళలు ఎమ్మెల్యే శ్రీ గణేష్ నా పెద్ద కుమారుడు అని దీవించారు.ఆ సమయంలో అందరి కన్నుల్లో సంతోషాన్ని వ్యక్త పరిచే సన్నివేశాలు ఆకాశాన్ని తాకాయి.స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ కూడా చాలా ఆనందపడ్డారు.అలాగేఇయన మాట్లాడుతూ త్యాగానికి,ప్రేమకు ప్రతిరూపమైన అమ్మలందరికీ మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్నానని మాతృమూర్తులతో చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు టి పిసిసి రాజేష్ యాదవ్,దర్గ రవి తదితరులు పాల్గొన్నారు.



### ‘ఫిదా’లో ‘భానుమతి’ పాత్ర కోసం


## ఆరు నెలల టైమ్ అడిగిన సాయి పల్లవి!

‘ఫిదా’ సినిమాతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన నటి సాయి పల్లవి. ఆమె పోషించిన భానుమతి పాత్ర ఎంతగా ఆకట్టుకుందో తెలిసిందే. అయితే, ఆ పాత్ర అంతగా పండటం వెనుక ఆమె అంకితభావం, పట్టుదల ఉన్నాయి. దర్శకుడు శేఖర్ కమ్ముల ‘ఫిదా’ కథతో సంప్రదించినప్పుడు, సాయి పల్లవి జార్జియాలో ఎంబీబీఎస్ చివరి దశలో ఉన్నారు. సినిమా చేయడానికి వెంటనే అంగీకరించినప్పటికీ, తన చదువు పూర్తి చేయడానికి ఆరు నెలల సమయం కావాలని దర్శకుడిని కోరారు. ఆమె నిబద్ధతను అర్థం చేసుకున్న శేఖర్ కమ్ముల అందుకు అంగీకరించారు. 2016లో డిగ్రీ పూర్తి చేసుకుని వచ్చిన సాయి పల్లవి, ఆ తర్వాత ‘ఫిదా’ కోసం సిద్ధమయ్యారు. తమిళనాడుకు చెందిన ఆమెకు తెలంగాణ యాసలో మాట్లాడటం పెద్ద సవాలుగా మారింది. సాధారణంగా ఇతర భాషా నటీమణులకు డబ్బింగ్ ఆర్టిస్టులు గాత్రదానం చేస్తారు. కానీ, సాయి పల్లవి తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకోవాలని నిర్ణయించుకున్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల సహాయంతో తెలంగాణ యాసలోని నుడికారాలను, ఉచ్చారణను ఓపికగా నేర్చుకున్నారు. డబ్బింగ్ సమయంలో ఎన్నో తప్పులు చేసినా, పట్టుదలతో మళ్లీ మళ్లీ ప్రయత్నించి భానుమతి పాత్రకు ప్రాణం పోశారు. ఆమె సొంత గొంతుతో పలికిన సంభాషణలకు థియేటర్లలో విశేష స్పందన లభించింది. ఈ డెడికేషనే ఆమెను తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ చేసింది.

# వీరభద్రుడి దుష్టశిక్షణ



సూర్య కథానాయకుడిగా నటిస్తున్న తమిళ చిత్రం ‘కరుప్పు’.. ‘వీరభద్రుడు’ పేరుతో తెలుగులో అనువాదమవుతున్నది. ఆర్జే బాలాజీ దర్శకుడు. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నది. ఈ చిత్రంలో సామాన్యుల తరపున పోరాటం చేసే న్యాయవాది పాత్రలో సూర్య కనిపించనున్నారు. సామాజిక అంశాలతో పాటు డివోషనల్ టచ్‌తో కూడుకున్న ఈ కాన్సెప్ట్‌లో థ్రిల్లింగ్ అంశాలుంటాయని మేకర్స్ చెబుతున్నారు. వీరభద్రుడిగా సూర్య నట విశ్వరూపం ప్రదర్శించాడని, దుష్ట శిక్షణ కోసం ఆయన ఎలాంటి మార్గాన్ని అనుసరించాడన్నది ఆసక్తికరంగా ఉంటుందని, యాక్షన్ సీక్వెన్సెస్ ప్రధానాకర్షణగా నిలుస్తాయని చెబుతున్నారు. త్రిష, ఇంద్రన్స్, నట్టి, స్వసిక, అనఘ, మాయ రవి, సుప్రీత్ రెడ్డి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సాయిఅభ్యంకర్, నిర్మాతలు: ప్రకాష్‌బాబు, ఎస్.ఆర్.ప్రభు, రచన-దర్శకత్వం: ఆర్జే బాలాజీ.




### పెద్ది ట్రైలర్‌కు


## ముహూర్తం ఫిక్స్..

### - సౌత్‌లో కాదు, నార్త్‌లో!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం ‘పెద్ది’. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ కీలక అప్‌డేట్ వెలువడింది. సినిమా ట్రైలర్‌ను మే 16న భోపాల్‌లో అత్యంత వైభవంగా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఈ ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నారు. హీరో రామ్ చరణ్, హీరోయిన్ జాన్వీ కపూర్‌తో పాటు దర్శకుడు బుచ్చి బాబు, నిర్మాతలు వెంకట సతీష్ కిలారు, సుకుమార్ తదితరులు ఈ వేడుకలో పాల్గొంటారు. ఈ ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నట్టు సమాచారం. ఈ లేటెస్ట్ కబురు సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా ‘పెద్ది’ రూపొందుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ క్రికెటర్, రెజ్లర్ (పహిల్వాన్) రెండు విభిన్న క్రీడలకు సంబంధించిన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ‘చికిరి చికిరి’ పాట, టీజర్‌లో చరణ్ క్రికెటర్‌గా కనిపించగా, పుట్టినరోజున విడుదల చేసిన ‘పెద్ది పహల్వాన్’ క్లిప్‌లో ఆయన బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్, కుస్తీ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రుతి హాసన్‌తో రామ్ చరణ్‌కు ఓ స్పెషల్ సాంగ్ కూడా ఉండనున్నట్టు తెలుస్తోంది. ‘పెద్ది’ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న విడుదల కానుంది. జూన్ 3న ప్రీమియర్స్ ప్రదర్శించనున్నారు.

### వెంకీని ‘రా ఏజెంట్’గా

## చూపిస్తున్న త్రివిక్రమ్..




విక్టరీ వెంకటేష్ హీరోగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం ‘ఆదర్శకుటుంబం - హౌస్ నెం. 47’పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ‘ఏకే 47’ అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా గురించి రోజుకో ఆసక్తికర వార్త బయటకు వస్తోంది. తాజాగా ఈ చిత్ర ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌కు సంబంధించిన ఓ క్రేజీ అప్డేట్ సినీ వర్గాల్లో వైరల్ అవుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో వెంకటేశ్ పాత్ర చాలా ప్రత్యేకంగా ఉండబోతోందట. ముఖ్యంగా ఫ్లాష్‌బ్యాక్‌లో వెంకీ ‘రా ఏజెంట్’ పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. అయితే సాధారణ స్పై థ్రిల్లర్‌లా కాకుండా, ఈ పాత్రకు ఓ ప్రత్యేకమైన లోపాన్ని జోడించి దర్శకుడు త్రివిక్రమ్ కథను డిజైన్ చేశాడట. వెంకటేశ్ పాత్రకు దృష్టి లోపం ఉంటుందని, అలాంటి పరిస్థితిలో కూడా ఒక రా ఏజెంట్‌గా ఆయన ఎలా మిషన్లు పూర్తి చేశాడు? ఎలాంటి ఛేజ్‌లు చేశాడు? అనే అంశాలను పూర్తి ఎంటర్‌టైనింగ్, థ్రిల్లింగ్ శైలిలో చూపించనున్నారని సమాచారం. ఈ కాన్సెప్ట్ ఇప్పుడు ప్రేక్షకుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది. త్రివిక్రమ్ సినిమాల్లో ఎమోషన్‌తో పాటు వినోదం, స్టైలిష్ ట్రీట్‌మెంట్ ఎలా ఉంటాయో తెలిసిందే. ఇప్పుడు అదే శైలిలో యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, స్పై డ్రామా మేళవింపుతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించనున్నాడు. ‘మీర్జాపూర్’ వెబ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దివ్యేందు శర్మ ఈ సినిమాలో తీవ్రవాదిగా నటించబోతున్నట్లు సమాచారం. ఆయన పాత్ర కథలో కీలక మలుపులకు కారణమవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టి నటిస్తోంది. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ హారికా అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తోంది. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక వెంకటేశ్ -- త్రివిక్రమ్ కాంబినేషన్ అంటే ప్రేక్షకులకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. గతంలో త్రివిక్రమ్ రచయితగా పనిచేసిన ‘నువ్వు నాకు నచ్చావ్’, ‘మల్లీశ్వరి’ చిత్రాలు వెంకీ కెరీర్‌లో క్లాసిక్ హిట్లుగా నిలిచాయి. ముఖ్యంగా ఆ సినిమాల్లో కనిపించిన కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇప్పటికీ ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు ఎన్నో ఏళ్ల తర్వాత వీరిద్దరూ కలిసి పనిచేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ హైప్ ఏర్పడింది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా సాగుతుండగా, ఈ చిత్రాన్ని దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో పాటు యాక్షన్ థ్రిల్లర్ అంశాలు కూడా ఉండటంతో ‘ఏకే 47’ వెంకటేశ్ కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

## రణబాలి యుద్ధతంత్రం




అగ్ర హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ‘రణబాలి’ ‘రౌడీ జనార్ధన’ చిత్రాలతో పాటు ‘హాయ్ నాన్న’ ఫేమ్ శౌర్యువ్ దర్శకత్వంలో మైథలాజికల్ యూనివర్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఓ సినిమా చేస్తున్నారు. శనివారం విజయ్ దేవరకొండ జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ‘రణబాలి’ ‘రౌడీ జనార్ధన’ సినిమాల తాలూకు స్పెషల్ పోస్టర్స్‌ను విడుదల చేశారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్న ‘రణబాలి’ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ సినిమా కోసం విజయ్ దేవరకొండ చేసిన హార్స్ రైడింగ్, ఈ క్రమంలో గాయాలను తట్టుకొని గుర్రపు స్వారీలో ఆయన పర్‌ఫెక్షన్ చూపించడం ఈ గ్లింప్స్‌లో ఆకట్టుకుంటున్నది. గుర్రంపై స్వారీ చేస్తూ రణబాలి యుద్ధరంగంలో చేసే సాహసాలు హైలైట్‌గా నిలుస్తాయంటున్నారు. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజయ్-అతుల్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, రవిశంకర్. రొమాంటిక్ ‘రౌడీ జనార్ధన’:‘రౌడీ జనార్ధన’ స్పెషల్ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ వర్షంలో తడుస్తూ చేతిలో పిస్టల్‌తో కనిపిస్తున్నారు. ‘ప్రపంచంతో పోరాడతాడు. ప్రేమకు లొంగిపోతాడు’ అంటూ ఈ ఫొటోకు జత చేసిన క్యాప్షన్ విజయ్ పాత్రపై ఆసక్తినిరేకెత్తిస్తున్నది. డిసెంబర్‌లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. రవికిరణ్ కోలా దర్శకత్వంలో దిల్‌రాజు-శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## ‘పని రాక్షసుడు’ నాని..

### ‘ప్యారడైజ్’ కోసం నేచురల్ స్టార్ పడుతున్న కష్టం ఇదే!



నాని.. ఈ పేరు ఇప్పుడు తెలుగు సినీ ఇండస్ట్రీలో ఒక బ్రాండ్‌గా మారిపోయింది. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన ఆయన, తన టాలెంట్, కష్టంతో నేచురల్ స్టార్ స్థాయికి ఎదిగారు. ప్రతి పాత్ర కోసం పూర్తిస్థాయిలో సిద్ధమయ్యే నాని డెడికేషన్ గురించి ఇండస్ట్రీలో ప్రత్యేకంగా మాట్లాడుకుంటుంటారు. ఇప్పుడు ఆయన నటిస్తున్న అవైటెడ్ మూవీ ప్యారడైజ్ కోసం నాని పడుతున్న కష్టం గురించి ఆయన జిమ్ ట్రైనర్ విశ్వ భరత్ వెల్లడించిన విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న విశ్వ భరత్.. నానితో తన ప్రయాణం ఎలా మొదలైందో చెప్పుకొచ్చాడు. హిట్ 2 సమయంలో నానితో పని చేయడం ప్రారంభించానని, అప్పటి నుంచి ఆయన డెడికేషన్‌ను దగ్గరగా చూస్తున్నానని వెల్లడించాడు. “నాని అన్న పని విషయంలో నిజంగానే రాక్షసుడు. సోషల్ మీడియాలో కొంతమంది ఆయనపై నెగెటివ్ కామెంట్లు చేస్తుంటే నాకు కోపం వస్తుంది. ఎందుకంటే ఆయన ఎంత కష్టపడతారో నేను దగ్గరగా చూస్తున్నాను” అని విశ్వ పేర్కొన్నాడు.ప్రస్తుతం ‘ప్యారడైజ్’ షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో సాగుతోందని, ఆ సినిమా కోసం నాని తన శరీరాన్ని పూర్తిగా మార్చుకుంటున్నారని తెలిపాడు. “ఉదయం 5 గంటలకు లేచి, 6 గంటలకే సెట్స్‌లో ఉంటారు. సాయంత్రం 7 గంటల వరకు యాక్షన్ సీన్లు చేస్తూనే ఉంటారు. రోప్స్ కట్టుకుని చేసే యాక్షన్ సీక్వెన్స్‌ల వల్ల బాగా అలసిపోతారు. అయినా అక్కడితో ఆగరు” అని విశ్వ చెప్పాడు. షూటింగ్ ముగిసిన తర్వాత కూడా నాని విశ్రాంతి తీసుకోకుండా వర్కౌట్ కొనసాగిస్తారని వెల్లడించాడు. సాయంత్రం ఆయన అసిస్టెంట్ నుంచి నాకు కాల్ వస్తుంది. నాని అన్న 40 నిమిషాలు ఇంట్లో ఉంటారు.. వర్కౌట్ చేస్తారు అని చెప్తారు. అప్పటికే ఉదయం నుంచి షూటింగ్‌లో అలసిపోయి ఉన్నా, మరో 45 నిమిషాలు కచ్చితంగా జిమ్ చేస్తారు. ఇవాళ వదిలేద్దాం అని ఎప్పుడూ అనరు అంటూ నాని క్రమశిక్షణను ప్రశంసించాడు.నాని తన పాత్రల కోసం ఎంతగా కష్టపడతారో చెప్పేందుకు విశ్వ మరో ఉదాహరణ కూడా ఇచ్చాడు. జెర్సీ సినిమా కోసం నాని ప్రత్యేకంగా క్రికెట్ శిక్షణ తీసుకున్నారని గుర్తుచేశాడు. “ఆ సినిమాలో అర్జున్ పాత్ర కోసం ఆయన పూర్తిగా క్రికెటర్‌లా మారిపోయారు. ఆయన ఆట చూసి మాజీ భారత క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ కూడా మెచ్చుకున్నారు. ‘నువ్వు నిజంగానే ప్రొఫెషనల్ క్రికెటర్‌లా ఆడావు’ అని చెప్పారట” అని విశ్వ వెల్లడించాడు. ఇప్పుడు ‘ప్యారడైజ్’లో జడల్ పాత్ర కోసం కూడా అదే స్థాయిలో కష్టపడుతున్నారని చెప్పాడు. విశ్వ చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాని అభిమానులు “ఇంత డెడికేషన్ ఉన్న హీరోకే విజయాలు వస్తాయి , నేచురల్ స్టార్ అంటే ఇదే” అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

## కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్

# రాజీనామా చేయాలి

**- బీఆర్ఎస్ పార్టీ నాయకులు : కొంకటి శేఖర్**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** చొప్పదండి నియోజకవర్గం, బోయినిపల్లి మండలంలో బీఆర్ఎస్ నాయకులు కొంకటి శేఖర్ మాట్లాడుతూ.. బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై వెలుగులోకి వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయని అన్నారు. 17 ఏళ్ల బాలికపై ఆల్కహాల్ తాగించి అత్యాచారం జరిగిందన్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.బాలిక కుటుంబం ఫిర్యాదు ఇచ్చినా ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు కాకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయేమోనని అనుమానం వ్యక్తం చేశారు. సామాన్యులపై వెంటనే చర్యలు తీసుకునే పోలీసులు, కేంద్ర మంత్రి కుమారుడి విషయంలో ఆలస్యం చేయడం సరైంది కాదన్నారు.బేటీ బచావో నినాదం కేవలం ప్రచారానికే పరిమితమా అని ప్రశ్నించిన ఆయన, బాధితురాలికి న్యాయం జరగాలంటే బండి సంజయ్ వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, కన్నం సాగర్, బత్తిని హరీష్ గౌడ్, పెరుక మహేష్, కుర్మ శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సభకు భారీగా తరలివెళ్లిన బీజేపీ నాయకులు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు హైదరాబాద్‌కు విచ్చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు హాజరవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, పిన్నింటి హనుమాండ్లు,వాసం మల్లేశం, బిల్ల కృష్ణహరి, రేగుల శ్రీకాంత్, మామిండ్ల లక్ష్మీరాజం, మహంకాళి శ్రీనివాస్, మనోజ్, యశ్వంత్, మెరుగు లక్ష్మణ్, బాలశేఖర్, మల్లెపు లక్ష్మణ్‌తో పాటు పట్టణ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నామకరణం మహోత్సవానికి మమత హాజరు - ఆశీస్సులు అందజేత



**భీంగల్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా, భీంగల్ మండలంలోని పురాణిపేట గ్రామానికి చెందిన ఒడ్డెమ్ రఘు – సృజన దంపతుల కుమారుని నామకరణ మహోత్సవానికి ఆదివారం వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పులింటి మమత – పెద్దులు దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరై, చిన్నారికి ఆశీస్సులు అందించారు.

## యువతకు ఆదర్శంగా నిలిచిన

# సర్పంచ్ గడల ప్రసాద్

**- 5కె రన్ తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గడల ప్రసాద్**

**- యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి**

**- జాగిర్యాల్ గ్రామ సర్పంచ్ : గడల ప్రసాద్**



**భీంగల్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన 2 కె, 5 కె,10 కె ప్రోమో రన్‌లో భీంగల్ మండలంలోని జాగిర్యాల్ గ్రామానికి చెందిన పలువురు ప్రతిభ కనబరిచారు. ఆ గ్రామ సర్పంచ్ గడల ప్రసాద్ 5 కె రన్‌ను 34 నిమిషాల్లో పూర్తి చేసి ఆకట్టుకున్నారు. అలాగే గడల మహేష్ 10 కె రన్ పూర్తి చేయగా,రాజు,శ్రీనివాస్, గణేష్,లక్కీ,అనితలు 2 కె రన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గడల ప్రసాద్ మాట్లాడుతూ యువత ఆరోగ్యంపై దృష్టి పెట్టి ప్రతిరోజూ వ్యాయామం, పరుగులు వంటి క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఇలాంటి ప్రోమో రన్‌లు శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత కూడా క్రీడల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నిర్వాహకులు భీంగల్ మండలానికి చెందిన క్రీడాకారులను,జాగిర్యాల్ వాస్తవ్యులను అభినందించారు.

## పాపన్నపేటలో కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**- రైస్ మిల్లర్లతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సూచించారు.ఆదివారం సాయంత్రం పాపన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్నిపరిశీలించారు.కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని స్థానిక నాయకులు, రైతులు ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి పలువురు రైస్ మిల్లర్లతో ఫోన్లో మాట్లాడారు.రైతులకు ఇబ్బందులు లేకుండా మిల్లుకు వచ్చిన వెంటనే ధాన్యాన్ని ఖాళీ చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని రైస్ మిల్లర్లకు సూచించారు.రైతులు అధైర్య పడవద్దని పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు.అధికారులు ఎప్పటికపుడు కొనుగోలు ప్రక్రియను పరిశీలించాలని సూచించారు.ఎమ్మెల్యే వెంట మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, మండల నాయకులు ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంతప్ప, శ్రీనివాస్, హీరాలాల్, గౌస్, తదితరులున్నారు.

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

**- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి..**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. మదర్స్ డే రోజున హైదరాబాద్‌కు వస్తున్న ప్రధాని మోదీ, మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై సమాధానం చెప్పాలని అన్నారు.మోడీ ప్రసంగం ప్రారంభించక ముందే బండి సంజయ్‌ను పదవి నుంచి తొలగించాలని, లేనిపక్షంలో ప్రజలు ప్రధాని మాటలను పట్టించుకోరని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, రేవంత్ రెడ్డి హోంమంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఒక మైనర్ బాలిక ఎఫ్ఐఆర్ నమోదు కోసం గంటల తరబడి పోలీస్ స్టేషన్‌లో వేచి ఉండాల్సి రావడం పోలీసుల వైఫల్యానికి నిదర్శనమన్నారు.మహిళా రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంట్‌లో గొప్పలు చెప్పుకున్న ప్రధాని మోదీ, మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో మాత్రం మౌనం వహిస్తున్నారని విమర్శించారు. బండి సంజయ్ కుమారుడిపై ఆరోపణలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు బయటపడ్డాయని అన్నారు. బాధిత బాలికకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని విమర్శించారు. బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు ఉపయోగపడే ఒక్క మాట కూడా బండి సంజయ్ మాట్లాడలేదని, రేవంత్ రెడ్డి ఆయనను కాపాడుతున్నారని ఆరోపించారు. తెలంగాణపై ప్రధాని మోదీకి ప్రేమ లేదని, విభజన హామీలు ఇంకా అమలు కాలేదని విమర్శించారు.

## గుంజపడుగుకు 30 లక్షల నిధులు మంజూరు

**- మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సర్పంచ్ సంధ్య**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పి పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుల చిత్రపటానికి ఆదివారం సర్పంచ్ దండే వేనవేన సంధ్య భానేష్ ల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. గుంజపడుగు గ్రామంలో సి ఆర్ ఆర్ కాంపోనెంట్ నిధుల కింద 30 లక్షల రూపాయల సిసి రోడ్లు, డ్రైనేజీలు కేటాయించిన మంత్రికి ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య భానేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండెవేన సంధ్య మాట్లాడుతూ గుంజపడుగు గ్రామాభివృద్ధికి శ్రీధర్ బాబు చేసిన కృషిని గుంజపడుగు గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారన్నారు. గ్రామంలో ఎస్సీ కాలనీ రోడ్డు గుంతలతో రోడ్డు బాగాలేక గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి చొరవతో ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయడం పట్ల ఎస్సీ కాలనీవాసులతోపాటు గుంజపడుగు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంజపడుగు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఊదరి శంకర్, ఊదరి ఓదెలు, మిటుకు రామ్మూర్తి, భోగె మల్లేష్, రేగల్ల రామన్న, ఊదరి శంకర్, కాసిపేట శ్రీకాంత్, లక్కీపురం రాజు, ఎస్సీ కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనర్హులకు వడ్డెర కార్పొరేషన్ బాధ్యతలు

**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)**



కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షదాయకమని, అయితే వడ్డెర హక్కుల సాధన కోసం పని చేయని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఏ మాత్రం కృషి చేయని వ్యక్తులకు చైర్మన్, వైస్ చైర్మన్ బాధ్యతలు అప్పగించడం సమంజసం కాదని తెలంగాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కోడిదెల అంజయ్య అన్నారు. వడ్డెర కులస్తుల క్షేత్ర స్థాయి స్థితిగతుల పై అవగాహన లేని వ్యక్తులకు అవకాశం ఇవ్వడం వల్ల జాతి పురోగతి అనుకున్న స్థాయిలో జరగదన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్టు సభ్యులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. వడ్డెర సంఘం పెద్దలు, ముఖ్యుల నుండి అభిప్రాయ సేకరణ జరపకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తమకు ఆవేదన కలిగించిందన్నారు. గుంజ రేణుక, బత్తుల వెంకటేష్ బాధ్యతలు ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం లాభం చేకూరదన్నారు. కాంగ్రెస్ నే నమ్ముకొని ముందుకు సాగుతున్న నిఖార్సైన వడ్డెరలకు అవకాశం దిశగా అడుగులు వేయాలని, తాజా నియామకం పై కాంగ్రెస్ పార్టీ పెద్దలు పునరాలోచించాలని సూచించారు.కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ అధ్యక్షుడు పల్లపు. నగేష్,పల్లపు ప్రదీప్,శివరాత్రి నవీన్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి విద్యార్థి కీసరలో జలసమాధి

**- మద్యం మత్తులో ఈతకు వెళ్లిన యువకుడు.. ప్రాణం తీసిన సరదా**



కీసర (ప్రశ్న న్యూస్) సరదాగా స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన ఓ ఇంటర్మీడియట్ విద్యార్థి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం: మల్కాజిగిరి మల్లికార్జున నగర్‌కు చెందిన మదాని గౌరవ్ దత్తా (17) ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన స్నేహితులు దారా కార్తికేయ, దేవరాజ్ హన్స్రాజ్‌లతో కలిసి యాద్గారిపల్లి సమీపంలోని "అండర్ ది మూన్" ప్రాంతానికి వెళ్లారు. అక్కడ ముగ్గురూ కలిసి మద్యం సేవించినట్లు సమాచారం. అనంతరం వారు సమీపంలోని చెరువులో ఈత కొట్టేందుకు నీటిలోకి దిగారు. ఈ క్రమంలో గౌరవ్ దత్తా ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. స్నేహితులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ ఘటనపై మృతుని తల్లి మదాని రేఖ ఆదివారం కీసర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యాదగిరిగుట్టలో నిజాయితీ చాటుకున్న

# ఆటో డ్రైవర్ హరిబాబు





యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌కు చెందిన సత్యశ్రీ అనే భక్తురాలు హరిబాబు ఆటోలో కొండపైకి వెళ్తుండగా, ఆమెకు తెలియకుండానే సుమారు మూడు తులాల బంగారు పుస్తెలతాడు ఆటోలో జారిపడిపోయింది.దానిని గమనించిన హరిబాబు, ఏమాత్రం దురాశ పడకుండా వెంటనే ఎస్.పి.ఎఫ్ కంట్రోల్ రూమ్ ను ఆశ్రయించారు. అధికారుల ద్వారా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ లో అనౌన్స్మెంట్ చేయించి, బాధితురాలిని గుర్తించారు. అనంతరం ఆలయ ఈఓ భవాని శంకర్, ఎస్.పి.ఎఫ్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు సమక్షంలో ఆ బంగారు గొలుసును బాధితురాలికి అందజేశారు. హరిబాబు ప్రదర్శించిన అసాధారణ నిజాయితీని ఆలయ ఈఓ అధికారులు మరియు భక్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## మట్టి కుప్పలు తొలగించిన మున్సిపల్ సిబ్బంది




నాచారం(ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" పేరుతో 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా నాచారంలో పలుచోట్ల పేరుకపోయిన మట్టి కుప్పలను, చెత్తకుప్పలను వ్యర్థాలను తొలగించారు. నాచారం లో పలు కాలనీలలో రోడ్లపై చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడం వల్ల రోడ్లు, కాలనీల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది, దీనివల్ల దోమలు, ఈగలు పెరిగి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాలు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డికి నాచారం డివిజన్ కాంగ్రెస్ నేతలు విజ్ఞప్తి చేయడంతో ఆయన మున్సిపల్ అధికారులకు సూచించడంతో గత రెండు రోజులుగా నాచారం డివిజన్ లో మున్సిపల్ సిబ్బంది రోడ్లపై పేరుకపోయిన మట్టి కుప్పలను , వ్యర్థాలను తొలగించారు.

## తిరుమలను దర్శించుకున్న భారత ప్రధాన ఎన్నికల కమిషనర్



తిరుమల : భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఆదివారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు . ఈ సందర్భంగా శ్రీవారి ఆలయ ప్రవేశ ద్వారం వద్ద టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి , ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయం లోపలమూలవిరాట్టుకు సీఈసీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గర్భగుడిలో మూలవిరాట్టు వేంకటేశ్వర స్వామిని, వకుళమాతను, ఆనంద నిలయ విమాన వేంకటేశ్వరుని, భాష్యకార్ల సన్నిధిని, యోగ నరసింహ స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కార్యనిర్వహణాధికారి లోకనాథం పాల్గొన్నారు.

# గోషామహల్ లో గుండాయిజం

## కొంతమంది ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల వసూళ్ల దందా ఆరోపణలు

- అక్రమ కట్టడాల చుట్టూ కోట్ల లావాదేవీలపై అనుమానాలు
- ప్రముఖ చానళ్ల కొంతమంది రిపోర్టర్లు బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు
- బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ వేదికగా దౌర్జన్యం, ఒత్తిళ్లు, బెదిరింపులు జరుగుతున్నాయంటూ చర్చ
- జర్నలిస్ట్ యూనియన్ నాయకుని అండతో రెచ్చిపోతున్నారని విమర్శలు
- ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలు, బెదిరింపులు చేస్తున్నారనే వాదనలు
- ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ పెడితే వీళ్ళ లోగోలే ఉండాలంట మరి ఎన్ని ఐటమ్ లు ప్లే చేస్తారో.?
- ప్రముఖ చానళ్ల యజమాన్యాలు నిద్రపోతున్నాయా.? ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని బాధితుల డిమాండ్
- స్పా సెంటర్లు, ఇల్లీగల్ వ్యాపారాలే వీళ్ళ వసూలు కేంద్రాలు, ప్రతినెల మామూళ్లు ఇయాల్సిందేనట









హైదరాబాద్(ప్రశ్న న్యూస్) సమాజ శ్రేయస్సు అంటూ పుట్టుకొచ్చిన ఎన్నో ప్రముఖ చానళ్ల వెనుక ఎంతోమంది ఎన్నో దశాబ్దాల కష్టంతో ఆ చానల్ పేరు ప్రఖ్యాతలు ఉన్నత స్థితికి వచ్చాయి. దాన్ని ఆసరాగా చేసుకొని స్థానికంగా కొంతమంది రిపోర్టర్లు అక్రమ సంపాదన లక్ష్యంగా జర్నలిజం విలువను దిగజార్చి ఉన్నత శిఖరంలో ఉన్న చానళ్ల విలువను కాలరాస్తూ చానల్ లోగోలను వాడుకుంటూ అవినీతి అక్రమాలను ప్రోత్సహించడమే కాకుండా అధికారులను అడ్డుపెట్టుకొని వసూల్ దందాలకు తెగబడుతున్న కొంతమంది ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లమ్మంటూ చిల్లర గల్లా వ్యవహారం తెర లేపడం ఇప్పుడు గోషా మహల్ పరిధిలో చర్చనీయంశంగా మారింది. స్పా సెంటర్లో వస్సులు, అక్రమ నిర్మాణాల వసూళ్లు, అక్రమ వ్యాపారాల వద్ద వసూళ్లు ఇలా వీళ్ళ వ్యవహారం దండుపాలెం బ్యాచిగా మారిందని స్థానికంగా చర్చ జరుగుతోంది. యజమాన్యాలు వీళ్లకు ఆస్థానం రాసిచ్చినట్లుగా సెంట్రల్ జోన్ అడ్డాగా చేసుకొని వీళ్ళ అవినీతి ఆగడాలు తీవ్రస్థాయికి చేరిపోయాయి. మా పరిధిలో ఏ రిపోర్టర్ వచ్చిన పట్టించుకోవద్దంటూ ఏకంగా అధికారులకే వార్నింగ్ ఇచ్చేస్తున్నారు. ఇంకో విషయం వీళ్ళతో చిల్లర చందసం మంది ఎక్కువైతే మజ్జిగ తక్కువైతది అని పక్కన తిరిగే స్నేహితునికె పంగనామాలు పెట్టే ఎదవలుగా మారారన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ కట్టడాల వెనుక కొంతమంది అవినీతి అధికారుల హస్తం ఉందనే ఆరోపణలు తాజాగా సంచలనం రేపుతున్నాయి. స్థానిక స్థాయిలో పనిచేస్తున్న కొందరు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో కలిసి బిల్డర్లపై ఒత్తిడి తీసుకువచ్చి భారీ మొత్తాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారనే వాదనలు జోరుగా వినిపిస్తున్నాయి.స్థానికంగా ప్రచారంలో ఉన్న సమాచారం ప్రకారం, కొందరు వ్యక్తులు తాము పనిచేస్తున్నట్లు చెప్పుకునే ప్రముఖ ఛానళ్ల పేర్లు ఉపయోగిస్తూ అక్రమ కట్టడాల వద్దకు వెళ్లి బిల్డర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. "వార్తలు ప్రసారం చేస్తాం", "అధికారులకు ఫిర్యాదు చేస్తాం" అంటూ ఒత్తిడి తీసుకువచ్చి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే చర్చ జరుగుతోంది. గతంలో డబ్బులు పంపకాల విషయంలో రెండు గ్రూపులకు దాదాపు 100 రూపాయల లో తేడా వచ్చి ఒకరిని ఒకరు కొట్టుకొని పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి కేసులు నమోదు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి.

ఇంత జరుగుతున్న సమాజాన్ని ప్రక్షాళన చేస్తాం అనే మీడియా యజమాన్యాలు మరి సెంట్రల్ జోన్ లో కొన్ని సంవత్సరాలుగా అవినీతి అక్రమాలలో మునిగిపోయిన రిపోర్టర్లను ఎందుకు ప్రక్షాళన చేస్తలేదన్న విమర్శలు ఉన్నాయి. వాళ్ల లోగోలు చూసుకునే కదా వీళ్ళు రెచ్చిపోతున్నది, అక్రమాలను ప్రోత్సహిస్తున్నది, బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ అడ్డాగా వీళ్ళు చేస్తున్న ఆగడాలు అన్ని ఇన్ని కావు అన్న విషయం బహిర్గతమవుతున్న యజమాన్యాల మౌనం విచిత్రమే కదా..

అదే విధంగా, ఈ వ్యవహారాన్ని ప్రశ్నించే వారిపై బెదిరింపులు, ఒత్తిళ్లు పెరుగుతున్నాయని కూడా పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "పొట్టోడికి పుట్టేడు బుద్ధులు" అన్న చందసంగ కొందరు రిపోర్టర్లపై తోటి జర్నలిస్టులను ఉద్యోగాల నుంచి తొలగించేలా ఒత్తిడి తీసుకురావడం, అక్రమ కేసులు పెడతామంటూ బెదిరించడం, అధికారులను లోగోలను చూపిస్తూ బెదిరించడం వంటి అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బషీర్బాగ్ ప్రెస్ క్లబ్, సెంట్రల్ జోన్ పరిసరాల్లో కొంతమంది ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ల వ్యవహారాలపై తీవ్ర చర్చ జరుగుతుండగా, సొంతంగా స్క్రిప్ట్ కూడా రాయలేని వాళ్లు ప్రముఖ ఛానళ్ల లోగోలు పట్టుకొని జర్నలిజం విలువలకు భంగం కలిగించే విధంగా కొందరి ప్రవర్తన ఉందని పలువురు సీనియర్ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ఇక ఈ ఆరోపణల నేపథ్యంలో టీవీ9, ఈటీవీ, ఎన్టీవీ, టీ న్యూస్, హెచ్ఎంటీవీ, రాజ్ న్యూస్ వంటి సంబంధిత ఛానల్ యాజమాన్యాలు వెంటనే స్పందించి నిజానిజాలు బయటపెట్టాలని, అవసరమైతే అంతర్గత విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు.

అలాగే అక్రమ వసూళ్లు, బెదిరింపుల ఆరోపణలపై సంబంధిత శాఖలు దృష్టి సారించి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి.

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాల్సిన జర్నలిజం వృత్తిని హైదరాబాద్ సెంట్రల్ జోన్, గోషామహల్ పరిధిలో కొందరి రిపోర్టర్ల చర్యలు అపకీర్తి పాలుచేస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై ప్రభుత్వం మరియు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలనే డిమాండ్ పెరుగుతోంది.

# మా నెక్స్ట్ టార్గెట్ తెలంగాణ

## – అధికారంలోకి రావడం ఖాయమన్న మోదీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించింది అని నెక్స్ట్ టార్గెట్ తెలంగాణ అని ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగించారు. బెంగాల్ ప్రజలు ప్రతిజ్ఞచేసి మరీ బీజేపీ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని చెప్పుకొచ్చారు. బెంగాల్‌లో కనిపించిన ఉత్సాహమే నేడు తెలంగాణలోనూ స్పష్టంగా కనిపిస్తోంది అని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పుకొచ్చారు. 'నా ప్రియమైన తెలంగాణ ప్రజలారా మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు'అంటూ ప్రధాని నరేంద్రమోడీ తెలుగులో తన ప్రసంగాన్ని మట్నదలు పెట్టారు. ఒకప్పుడు దక్షిణాదిలో, ఈశాన్యంలో బీజేపీని అంటరాని పార్టీగా చూశారని ఇప్పుడు వాళ్లే కన్నతల్లిగా కాపాడుకుంటున్నారని ప్రధాని మోడీ ధ్వజమెత్తారు. తెలంగాణ యువత ప్రేమ తన కళ్లతో స్వయంగా చూస్తున్నానని పేర్కొన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని అన్నారు. పశ్చిమ బెంగాల్ ఫలితంపై ప్రపంచమంతా చర్చ జరిగిందని ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు.

### - తెలంగాణ మా నెక్స్ట లక్ష్యం

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించాం అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు.'నేను నిన్న బెంగాల్‌లోనే ఉన్నాను. అక్కడ మన పార్టీ అఖండ ప్రచండ విజయం సాధించింది. బీజేపీకి చెందిన నేత తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం మనందరికీ గర్వకారణం' అని నరేంద్రమోడీ గుర్తు చేశారు. బెంగాల్ విజయం తాలూకు ఆ విజయోత్సాహం పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభలోనూ స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాని మోడీ చెప్పుకొచ్చారు. బీజేపీని బెంగాల్ ప్రజలు ఆశీర్వదించినట్లుగానే తెలంగాణలోనూ ఆశీర్వదించాలని ప్రధాని మోడీ కోరారు. పశ్చిమ బెంగాల్‌లో గెలిచామని, తర్వాత బీజేపీ లక్ష్యం తెలంగాణే అని చెప్పుకొచ్చారు. ఇక్కడి కార్యకర్తల్లో రెట్టించిన ఉత్సాహం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. 'అబ్ కీ బార్ మోడీ సర్కార్ నినాదం' వినిపిస్తోందని ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు.

### - తెలంగాణలోనూ మార్పును కోరుకుంటున్న జనం

అసోంలో బీజేపీ వరుసగా మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంది అని ప్రధాని నరేంద్రమోడీ చెప్పుకొచ్చారు. పుదుచ్చేరిలో ఎన్డీయే రెండోసారి అధికారాన్ని నిలబెట్టుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికల గెలుపోటములపై చర్చ జరుగుతున్నా బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయం అత్యంత విశిష్టమైనది అని చెప్పుకొచ్చారు. బెంగాల్ విజయం అది రాష్ట్రంలోని బానిస సంకెళ్లను తెంచివేసిందని చెప్పుకొచ్చారు. ఇదే క్రమంలో తెలంగాణలోనూ రాజకీయ మార్పును ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ఇక్కడ కూడా బీజేపీ సర్కార్ ఏర్పడాలనే మాట ప్రతి ఒక్కరి నోటా వినిపిస్తోందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

### - కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ అవినీతి రాజ్యమేలుతోంది


కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ అవినీతి రాజ్యమేలుతోందని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ అవినీతిని పెంచిందని, కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించిందని, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు తప్పుడు హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చాక వాటిని మరిచిపోవడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు అని ప్రధాని విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో కాంగ్రెస్ తన వాగ్దానాలను మరచిపోయిందని, ఇప్పుడు తెలంగాణలో కూడా అదే పరిస్థితి కనిపిస్తోందని మండిపడ్డారు.దేశంలో మావోయిస్టు ఉగ్రవాదం చివరి శ్వాస తీసుకుంటున్నప్పటికీ, మావోయిస్టులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని విరుచుకుపడ్డారు.తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కూడా కాంగ్రెస్ నుంచే ఈ చెడులన్నింటినీ నేర్చుకుందని, వామపక్షాల చెడు అలవాట్లను కూడా అలవర్చుకుందని ధ్వజమెత్తారు. ఇలాంటి



భయంకరమైన రాజకీయ నియంతృత్వ నమూనాను బెంగాల్ ప్రజలు ఓడించారని, అందుకే దేశవ్యాప్తంగా సంబరాలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు.ఒకప్పుడు దేశవ్యాప్తంగా బీజేపీకి కేవలం ఇద్దరు ఎంపీలు ఉన్నప్పుడు, ఆ ఇద్దరిలో ఒకరిని అందించిన గడ్డ తెలంగాణ అని మోడీ గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలోని ఎంపీలలో దాదాపు సగం మంది బీజేపీ వారేనని గర్తు చేశారు. తెలంగాణ ప్రజలు, రాష్ట్ర బీజేపీ కార్యకర్తలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రధాని నరేంద్రమోడీ ధీమా వ్యక్తం చేశారు.

# పాకిస్థాన్‌లో పెళ్లిళ్ల కష్టాలు

## – విందులో ఒక వంటకమే!



ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్) పెళ్లిళ్లంటే అంగరంగ వైభవంగా జరుపుకునే పాకిస్థాన్‌లో ప్రస్తుతం ఆ వేడుకల కళ తప్పింది. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సంక్షోభం, దేశంలో రికార్డు స్థాయికి చేరిన ద్రవ్యోల్బణం, ప్రభుత్వం విధించిన కఠిన నిబంధనలు ఆ దేశ వెడ్డింగ్ పరిశ్రమను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. దీంతో ఒకప్పుడు ఘనంగా జరిగే వివాహాలు ఇప్పుడు నిరాడంబరంగా, తక్కువ బడ్జెట్‌లో ముగుస్తున్నాయి. ఈ మేరకు పాకిస్థాన్ ప్రముఖ దినపత్రిక 'డాన్'లో ఫాతిమా ఎస్ అత్తర్‌వాలా అనే రచయిత్రి తన కథనంలో విశ్లేషించారు. పెరుగుతున్న ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం కారణంగా వెడ్డింగ్ ఖర్చులు విపరీతంగా పెరిగాయని 'షాదియానా' అనే వెడ్డింగ్-టెక్ స్టార్టప్ సహ వ్యవస్థాపకురాలు ఇజ్జా జమాన్ చెప్పిన వివరాలను ఫాతిమా తన కథనంలో ఉటంకించారు. "చాలా కల్యాణ మండపాలు ఒక్కో వ్యక్తిపై రూ.500 వరకు రేట్లను పెంచేశాయి. ఇంధన ధరల అనిశ్చితి కారణంగా శీతాకాలం నాటి బుకింగ్స్‌కు ప్రస్తుత ధరలను ఖరారు చేయడానికి కూడా నిర్వాహకులు నిరాకరిస్తున్నారు" అని ఇజ్జా జమాన్ వివరించారు.పెరుగుతున్న ధరలతో పాటు, పాక్ ప్రభుత్వ కఠిన నిబంధనలు కూడా ఈ పరిశ్రమను మరింత దెబ్బతీస్తున్నాయి. రాత్రి 10 గంటలకే వివాహ వేడుకలు ముగించాలని, ఫంక్షన్లలో ఒకే వంటకాన్ని మాత్రమే అందించాలని ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే పోలీసులు జోక్యం చేసుకుంటున్నారు. ఈ కారణంగా ఇస్లామాబాద్‌లోని అనేక ఫంక్షన్ హాళ్లు మూతపడ్డాయని ఫాతిమా పేర్కొన్నారు. అమెరికా, ఇరాన్ మధ్య పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన శాంతి చర్చల సమయంలో మార్గల్లా హిల్స్ సమీపంలో విధించిన భద్రతా వలయాలు, నగరవ్యాప్తంగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అమలుచేస్తున్న వీఐపీ ప్రోటోకాల్స్ వల్ల అతిథులు ఆలస్యంగా వస్తున్నారని, ఇది కూడా నిర్వాహకులకు సవాలుగా మారిందని ఆమె తెలిపారు.

పాకిస్థాన్ వెడ్డింగ్ పరిశ్రమ చాలా పెద్దది. గత శీతాకాలంలో కేవలం కరాచీ నగరంలోనే దాదాపు రూ.33 బిలియన్ల వ్యాపారం జరిగిందని మీడియా నివేదికలు చెబుతుండగా, మొత్తం పాక్ మార్కెట్ విలువ రూ.900 మిలియన్లుగా 'షాదియానా' అంచనా వేసింది. అయితే, ఈ పరిశ్రమ ఇప్పటికీ అసంఘటితంగానే ఉంది. ఉదాహరణకు, కరాచీలోని నార్త్ నాజిమాబాద్ వంటి ప్రాంతంలోనే 60 నుంచి 70 వెడ్డింగ్ హాళ్లు ఉంటాయి. సరైన వేదికను ఎంచుకోవడానికి ఒక చోటు నుంచి మరో చోటుకి తిరగాల్సిందే. తీరా వెళ్లాక చాలా వరకు హాళ్లు అప్పటికే బుక్ అయి ఉంటాయి. యూఎస్-ఇరాన్ సంక్షోభం, ద్రవ్యోల్బణానికి ముందు 'షాదియానా' ప్లాట్‌ఫామ్‌లో సగటు వివాహ బడ్జెట్ రూ.6 లక్షలుగా ఉండేది. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా రూ.20,000 నుంచి రూ.4.4 మిలియన్ల వరకు బడ్జెట్‌తో పెళ్లిళ్లు జరిగాయి. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఒకప్పుడు సగటున 400 మంది అతిథులతో జరిగే పెళ్లిళ్లు ఇప్పుడు 150 మందికి పరిమితం అయ్యాయి. వెన్యూ, ఫొటోగ్రఫీ, క్యాటరింగ్ వంటి వాటిపై బడ్జెట్‌ను గణనీయంగా తగ్గించుకుంటున్నారు.మహమ్మారి సమయంలో కార్యకలాపాలు ప్రారంభించి, ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, దేశీయ ఆర్థిక సంక్షోభం, ఇప్పుడు మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు వంటి ఎన్నో ఆర్థిక సవాళ్లను ఎదుర్కొన్నామని ఫాతిమా తన కథనంలో పేర్కొన్నారు. ఆర్థిక ఒత్తిళ్లు ఎంత పెరిగినా, వివాహాలు ఆగవని, కాకపోతే మునుపటి కంటే చాలా తక్కువ బడ్జెట్‌తో జరుగుతాయని ఆమె స్పష్టం చేశారు.

# తమిళనాడు అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా కరుప్పయ్య

## - గతంలో అన్నాడీఎంకేలో, ఇటీవలే విజయ్ పార్టీలో చేరిన కరుప్పయ్య




**చెన్నై (ప్రశ్న న్యూస్)** తమిళనాడు అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా తమిళగ వెట్రి కళగం (టీవీకే) ఎమ్మెల్యే ఎం.వి. కరుప్పయ్య నియమితులయ్యారు. సోమవారం నాడు, కొత్తగా ఎన్నికైన సభ సమావేశం కానున్న నేపథ్యంలో, ఈ నియామకం జరిగింది. గతంలో అన్నాడీఎంకేలో కీలక నేతగా ఉన్న ఆయన, ఆ పార్టీలో ప్రాధాన్యత తగ్గడంతో ఈ ఏడాది ప్రారంభంలో విజయ్ నేతృత్వంలోని టీవీకేలో చేరారు. ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే 108 స్థానాలు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్, వీసీకే, సీపీఐ, సీపీఎం, ఐయూఎంఎల్ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, దశాబ్దాల డీఎంకే, అన్నాడీఎంకే ఆధిపత్యానికి తెరదించింది. ఆదివారం ఉదయం చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ముఖ్యమంత్రిగా విజయ్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయనతో పాటు మరో 9 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు.సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే విజయ్.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, "సింగా పెన్" ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, మాదకద్రవ్యాల నిరోధక ప్రత్యేక విభాగం ఏర్పాటుకు సంబంధించిన మూడు కీలక ఫైళ్లపై తొలి సంతకాలు చేశారు. ఈ పరిణామాల మధ్య, చోళవందాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన కరుప్పయ్యను ప్రొటెం స్పీకర్‌గా నియమించారు. ఆయన కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించడంతో పాటు, సభ తొలి సమావేశాలను పర్యవేక్షిస్తారు.1980 నుంచి అన్నాడీఎంకేలో ఉన్న కరుప్పయ్య, 2011లో ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే, 2016, 2021 ఎన్నికల్లో టికెట్ లభించకపోవడంతో అసంతృప్తికి గురయ్యారు. ఈ క్రమంలో టీవీకేలో చేరారు. 2026 ఎన్నికల్లో టీవీకే అభ్యర్థిగా చోళవందాన్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు.

# బీజేపీ గేర్ మార్చనుందా.?

## - ఆంధ్రప్రదేశ్ లోనూ కమలవికాసానికి మాస్టర్ ప్లాన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ మరింత బలపడే ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో కూటమిలో ఒక్కటిగా ఉన్న బీజేపీ రానున్న కాలంలో గేర్ మార్చే అవకాశముంది. దక్షిణాది రాష్ట్రాల్లో బలపడే ప్రయత్నంలో భాగంగా బీజేపీ ఏపీలోనూ పూర్తి స్థాయిలో అధికారాన్ని చేజిక్కించుకోవాలని భావిస్తుంది. టీడీపీ, జనసేన లు ఇప్పటికే మానసికంగా సిద్ధమయ్యాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సహకారం, మద్దతు లేకుంటే తమ గెలుపు అసాధ్యమని భావిస్తున్న వాటిని సంఖ్యాపరంగా లొంగదీసుకునేందుకు బీజేపీ కేంద్ర నాయకత్వం పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఏపీలో తమకు టీడీపీ, జనసేన కలసి రాకపోయినా తమకు పెద్దగా నష్టమేమీ ఉండదన్నఅభిప్రాయంలో నేతలున్నారు.

### జగన్ మద్దతు ఎటూ..

బయట నుంచి జగన్ ఎటూ మద్దతు తెలుపుతుండటంతో ప్రత్యేకంగా కూటమి అని పట్టుకుని వేలాడుతూ తక్కువ స్థానాలకు పరిమితమయ్యే కంటే రాష్ట్రంలో పార్టీని ఈ సమయంలో విస్తరించడాన్నిలక్ష్యంగా పెట్టుకున్నట్లు కనపడుతుంది. వరసగా ఇప్పటికే 21 రాష్ట్రాల్లో అధికారంలోకి రావడంతో టీడీపీ, జనసేనలు కూడా కమలనాధుల డిమాండ్లకు తలొగ్గే అవకాశాలున్నాయి. ఇటువంటి సమయాన్ని ఆసరాగా చేసుకుని ఏపీలో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేసుకోవడమే కాకుండా అత్యధిక స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించి పట్టు సాధించాలన్న వ్యూహంతో కేంద్ర నాయకత్వం ఉన్నట్లు సమాచారం.

### గత ఎన్నికల సమయంలోనూ..

గత ఎన్నికల సమయంలోనూ కూటమి విడుదల చేసిన మ్యానిఫేస్టోకు బీజేపీ దూరంగా ఉంది. మ్యానిఫేస్టో విడుదల చేసిన సమయంలో తమకు సంబంధం లేనట్లు వ్యవహరించింది. రానున్న కాలంలోనూ ఇదే స్ట్రాటజీని పాటించాలన్న ఆలోచనలో బీజేపీ నాయకత్వం ఉంది. సక్సెస్ వస్తే తమకు ఫెయిల్యూర్ అయితే తమ మీద ఆ ప్రభావం పడకుండా బీజపీ అన్ని జాగ్రత్తలు తీసుకుంటుంది. కొంత వరకూ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తూనే మరొకవైపు పార్టీని తామే బలోపేతం చేస్తూ ఏపీలోనూ స్థిరమైన ఓటు బ్యాంకు కోసం కమలనాధులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు కాకపోతే మరెప్పుడూ ఆంధ్రప్రదేశ్ లో బలపడలేమన్న భావనలో ఉన్న బీజేపీ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మొత్తం మీద కమలనాధుల స్ట్రాటజీ ఏ మేరకు అమలువుతుందన్నది కాలమే సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588